విలేఖరులు కావలెను
రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు: 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్


# రాయల్ జర్నలిజం

RNI : APBIL/2023/86665

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 173 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 16 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 173 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 16 TUESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## చంద్రబాబు మరో శ్వేతపత్రం..



అమరావతి :ఏపీలో గత వైసీపీ పాలనలో జరిగిన అక్రమాలపై వరుసగా శ్వేతపత్రాలు విడుదల చేస్తున్న సీఎం చంద్రబాబు ఇవాళ మరో అంశంపై గణాంకాల సహా వివరాలు ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో సహజ వనరుల విధ్వంసం, దోపిడీ ఎలా జరిగిందో వివరిస్తూ ఇవాళ సచివాలయంలో మరో శ్వేతపత్రం విడుదల చేశారు.ఇందులో వైసీపీ నేతలు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఎలా దోపిడీ చేశారో వెల్లడించారు. ఇవన్నీ ఇప్పటికే టీడీపీ సహా కూటమి పార్టీల నేతలు ఆరోపిస్తున్నవే.అటవీ, సహజ వనరుల, భూమి, గనుల వ్యవహారంపై ఇవాళ సీఎం చంద్రబాబు శ్వేత పత్రం విడుదల చేశారు. గత ప్రభుత్వ హయాంలో వీటన్నిటి పైనా దోపిడీ ధ్వంసం జరిగిందని ఆయన తెలిపారు. రికార్డుల్లో అన్ని దొరకలేదన్నారు. క్షేత్ర స్థాయిలో మరింత లోతుగా తవ్వితే తప్ప ఈ దోపిడీ ఎంత జరిగిందో చెప్పలేమన్నారు. 2019-24 మధ్య పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరిగినట్లు చంద్రబాబు ఆరోపించారు. విశాఖ, ఒంగోలు, తిరుపతి, చిత్తూరుల్లో జరిగిన భూ దోపిడీ లు ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు.ఇళ్ల పట్టాల పేరిట భారీ స్థాయిలో దోపిడీ జరిగిందని చంద్రబాబు ఆరోపించారు. అక్రమంగా పార్టీ కార్యాలయాల కోసం భూమి దోచేశారన్నారు. అనర్హులు అయిన వారికి భూ కేటాయింపు జరిగిందన్నారు. విశాఖ లో రామానాయుడు స్టూడియో లో అనధికారికంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ హయగ్రీవ పేరిట కోట్ల విలువైన భూమి కొట్టేశారని చంద్రబాబు ఆరోపించారు.శారదా పీఠం కు కోట్లు విలువ చేసే భూమి ఎకరా లక్షకు కేటాయించారని చంద్రబాబు ఆక్షేపించారు. మాజీ ఎంపీ ఏంవివి కి చెందిన కంపెనీలకు కోట్ల రూపాయలు భూములు ఇచ్చేశారన్నారు. ఒంగోలులో 101 కోట్ల రూపాయల ఆస్తినీ నకిలీ డాక్యుమెంట్ లతో కాజేసారన్నారు. తిరుపతి లో మఠం భూములను 22ఏ లో పెట్టి వైసీపీ వాళ్లు కొట్టేశారన్నారు. విలువైన 70 ఎకరాల వరకూ భూమిని 22 ఏ లో పెట్టి దోచేశారన్నారు.చిత్తూరులో 982 ఎకరాల భూమిని రైత్వారీ పట్టాల ద్వారా వైసీపీ నాయకులు కొట్టేశారని చంద్రబాబు ఆరోపించారు. పుంగనూరులో ఓ బడా నేత అధీనం లో రైత్వారీ పట్టాల ద్వారా కొట్టేశారన్నారు. ఇళ్ల పట్టాల ద్వారా 3 వేల కోట్ల రూపాయల మేర అక్రమాలు జరిగాయన్నారు. ఎస్సీ ఎస్టీల నుంచి 10 వేల ఎకరాల అసైన్డ్ భూములను ఇళ్ల పట్టాల కోసం లాక్కున్నారని ఆరోపించారు.అవ భూములు, అటవీ భూములు ఇళ్ల పట్టాల కోసం ఇచ్చి నివాస యోగ్యం కానీ చోట్ల ఇచ్చారన్నారు.

## రాజ్యసభలో భాజపాకు తగ్గిన బలం.. బిల్లులను ఆమోదించుకోగలదా?




దిల్లీ: మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పూర్తిస్థాయి బడ్జెట్‌తో పాటు మరికొన్ని కీలక బిల్లులను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది.అయితే, ఇలాంటి సమయంలో పెద్దల సభలో అధికార ఎన్డీయే సంఖ్యా బలం కాస్త తగ్గడం గమనార్హం. రాజ్యసభలో నలుగురు నామినేటెడ్ సభ్యులు గత శనివారం పదవీవిరమణ చేశారు.రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మనసింగ్, మహేశ్ జత్మలానీ పదవీకాలం పూర్తవగా.. గతవారం వీరంతా పదవీ విరమణ చేశారు. వీరిని నాన్ అలైన్డ్ సభ్యులుగా రాష్ట్రపతి నామినేట్ చేసినప్పటికీ.. ఆ తర్వాత మోదీ ప్రభుత్వానికి అధికారికంగా మద్దతు ప్రకటించారు. వీరి పదవీకాలం పూర్తవడంతో ఇప్పుడు భాజపా సంఖ్యాబలం 86కు పడిపోగా.. ఎన్డీయే బలం 101గా ఉంది.245 మంది సభ్యులుండే రాజ్యసభలో ప్రస్తుతం 19 ఖాళీలు ఉన్నాయి. దీంతో మొత్తం సభ్యుల సంఖ్య 226కు చేరగా.. మెజార్టీ మార్క్ 114. ప్రస్తుతం ఎన్డీయే సంఖ్యా బలం దీనికంటే తక్కువగా ఉంది. ఏడుగురు నామినేటెడ్, ఇద్దరు స్వతంత్రుల మద్దతు అధికార పక్షానికి ఉన్నప్పటికీ వారితో కలిపినా మెజార్టీ మార్క్ దాటదు. మరోవైపు, ఇండియా కూటమి కి 87 మంది సభ్యుల మద్దతు ఉంది. దీంతో వచ్చే సమావేశాల్లో బిల్లులపై ఓటింగ్ అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. ఈ క్రమంలోనే బిజు జనతాదళ్, భారాస వంటి తటస్థ పార్టీలు కీలకంగా మారనున్నాయి.

### తెరుచుకున్న పూరీ రత్న భాండాగారం

బిల్లులను ఆమోదించుకోవాలంటే స్వతంత్రులతో పాటు తటస్థ పార్టీల మద్దతు కేంద్రానికి అవసరం పడింది. రాజ్యసభలో బిజు జనతాదళ్ పార్టీకి 9 మంది ఎంపీలుండగా.. ఇటీవల జరిగిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో వీరు ప్రతిపక్షం వైపు కూర్చోవడం గమనార్హం. అయితే, అన్నాడీఎంకే, వైకాపా మద్దతుతో భాజపా నెగ్గే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ఇక, రాజ్యసభలో 19 ఖాళీల్లో నాలుగు జమ్మూకశ్మీర్ నుంచి, నాలుగు నామినేటెడ్ కేటగిరీలో ఉన్నాయి. మరో 8 రాష్ట్రాల నుంచి 11 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటికి త్వరలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. ఇందులో ఎన్డీయేకు 8, ఇండియా కూటమికి మూడు స్థానాలు దక్కుతాయి. ఇక, జమ్మూకశ్మీర్‌లోనూ త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి.

## కోడికత్తి కేసు.. శ్రీనివాసరావు బెయిల్ రద్దుకు సుప్రీం నిరాకరణ



అమరావతి : ఏపీలో 2019 ఎన్నికల సమయంలో విపక్ష నేతగా ఉన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన కోడికత్తి దాడి కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దాఖలు చేసిన ఓ పిటిషన్ ను విచారించిన సుప్రీంకోర్టు దాన్ని కొట్టేస్తూ కీలక తీర్పు వెలువరించింది. ఇదే కేసులో గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది.వైఎస్ జగన్ పై కోడి కత్తి దాడి కేసులో ఏకైక నిందితుడిగా ఉన్న జనిపల్లి శ్రీనివాసరావుకు గతంలో ఐదేళ్ల తర్వాత హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిపై హైకోర్టులో ఎన్ఐఏ అభ్యంతరం వ్యక్తం చేసినా తీర్పు మాత్రం నిందితుడికి అనుకూలంగానే వచ్చింది. దీంతో ఎన్ఐఏ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఇవాళ ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు.. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునేందుకు నిరాకరిస్తూ కీలక తీర్పు వెలువరించింది.కోడికత్తి దాడి కేసులో గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు.. ఈ మేరకు ఎన్ఐఏ పిటిషన్ ను తోసిపుచ్చింది. దీంతో జనిపల్లి శ్రీనివాసరావు బెయిల్ రద్దు కోసం సుప్రీంకోర్టు వరకూ వెళ్లిన ఎన్ఐఏకు ఎదురుదెబ్బ తప్పలేదు. మరోవైపు ఇదే కేసులో ఎలాంటి కుట్రా లేదని ఏపీ హైకోర్టులో ఎన్ఐఏ గతంలో అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే దాడి చేసిన కారణంగా మాత్రమే నిందితుడి బెయిల్ ను ఎన్ఐఏ వ్యతిరేకిస్తోంది. ఈ కేసులో సమగ్ర విచారణ కోరుతూ వైఎస్ జగన్ దాఖలు చేసిన పిటిషన్ కూడా హైకోర్టు విచారణలో ఉంది.

## ముచ్చుమర్రి బాధిత బాలిక కుటుంబానికి రూ.10లక్షలు పరిహారం



అమరావతి: అత్యాచార నిందితులను వదిలే ప్రసక్తే లేదని, కఠినంగా శిక్షిస్తామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ముచ్చుమర్రి కేసులో బాధిత బాలిక కుటుంబానికి రూ.10లక్షలు పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు.మరోచోట అత్యాచారానికి గురైన బాలిక పేరుతో రూ.5లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని వెల్లడించారు. ఆడపిల్లతో అసభ్యంగా ప్రవర్తించిన వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. అమరావతిలో ఆమె మీడియాతో మాట్లాడారు.నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లాల గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలికపై మైనర్ బాలురు అత్యాచారం చేశారు. 14 నుంచి 16 ఏళ్లలోపు వయసున్న ముగ్గురు.. ఆ చిన్నారిపై అత్యాచారానికి పాల్పడి ఇంట్లో చెబుతుందన్న భయంతో హత్య చేసినట్లు సమాచారం. బాలిక ఆచూకీ కోసం పోలీసులు చేపట్టిన గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## డీకే శివకుమార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ



దిల్లీ: కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో తనపై నమోదైన సీబీఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది.దీనిపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం వెల్లడించింది. డీకే పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది.2013-18 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శివకుమార్ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో డీకే సంపాదనలో రూ.74 కోట్లు లెక్కకు మించిన ఆదాయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన నివాసం, ఆఫీసుల్లో ఐటీ శాఖ సోదాలు జరిపి కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. అనంతరం ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తు చేపట్టింది. ఈడీ విచారణ ఆధారంగా 2020లో సీబీఐ ఆయనపై కేసు నమోదు చేసింది.ఈ కేసును సవాల్ చేస్తూ శివకుమార్ 2021లో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అప్పట్లో దీనిపై ఉన్నత న్యాయస్థానం కొంతకాలం మధ్యంతర స్టే విధించింది.

## నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఫొటో దిగాల్సిన అవసరం లేదు: పవన్ కల్యాణ్



మంగళగిరి: వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డుపైకి రావాలంటే భయమేసే పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ప్రతినిధుల భేటీలో ఆయన మాట్లాడారు."గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం. ఇంట్లో వాళ్లపై కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశాం. పార్లమెం టు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరు చూశాం. సుదీర్ఘ అనుభవం, సీఎంగా పనిచేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు.నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన అవసరం లేదు. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం చేశాం. జనసేన తీసుకున్న మంత్రి పదవులు కూడా ప్రజలతో నిత్యం సంబంధం ఉన్నవి. మన పార్టీ ఎంపీలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడాలి. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఎంత సాధించినా తగ్గి ఉండటం అవ సరం. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఇలాంటి మెజార్టీ రాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతో అన్నారు. వైకాపా వాళ్లు మనకు ప్రత్యర్థులు మాత్రమే, శత్రువులు కాదు. చేతగాక కాదు.. కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిది కాదు. వైకాపా చేసిన తప్పులు మనం చేయకూడదు. అలాగని వాళ్లు చేసిన తప్పులు సహించేదిలేదు.. చట్టపరంగా చర్యలు ఉంటాయి.

### స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా

జనసేన తరఫున పోటీ చేసిన మొత్తం 21 మందిని గెలిపించారు. పోటీ చేసిన చోటే కాదు.. చేయని చోట్లా వీర మహిళలు, జనసైనికులు తీవ్రంగా పోరాడారు. బాధ్యతలు మోసే ప్రతిఒక్కరికీ నేను అండగా ఉంటా. జనసైనికులు, వీర మహిళలు నావైపు బలంగా నిలబడ్డారు. ఎలాంటి పదవి ఆశించకుండా పోరాడారు. ఊహించని మెజారిటీతో గెలవడం గొప్ప విషయం. పంచాయతీల్లో బ్లీచింగ్‌కు కూడా డబ్బులు లేవు. ఏడీబీ ద్వారా నిధులు తెచ్చేందుకు మాట్లాడుతున్నాం. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నేను ప్రధాని మోదీని ఇప్పటివరకూ ఏం అడగలేదు. ఇప్పుడు రాష్ట్రం కోసం అడుగుతా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా. రైల్వే జోన్ ఏర్పాటు గురించి, 25 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతా" అని పవన్ తెలిపారు.

## తెదేపా కార్యాలయంపై దాడి కేసు.. నిందితులకు బెయిల్ నిరాకరణ



గుంటూరు: మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆరుగురు నిందితులకు గుంటూరు జిల్లా కోర్టు బెయిల్ నిరాకరించింది. నిందితుల బెయిల్ పిటిషన్‌పై న్యాయస్థానం సోమవారం విచారణ చేపట్టింది.అనారోగ్య కారణాలతో గిరి రాంబాబు అనే వ్యక్తికి మాత్రం బెయిల్ మంజూరు చేసింది.

## కేదార్‌నాథ్ ఆలయంలో బిగ్గెస్ట్ స్కాం

### 228 కేజీల బంగారం మాయం



న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌కు చెందిన జ్యోతిర్మఠ్ పీఠాధిపతి శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ ఆలయంలో అతి పెద్ద కుంభకోణం చోటు చేసుకుందని తెలిపారు.ఆలయానికి చెందిన 228 కేజీల బంగారాన్ని మాయం చేశారని ఆరోపించారు.కేదార్‌నాథ్ ఆలయంలో చోటు చేసుకున్న ఈ కుంభకోణంపై దర్యాప్తు జరిపించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీదే ఉందని తేల్చి చెప్పారు. దర్యాప్తు జరపాలంటూ తాను ఇదివరకు డిమాండ్ చేసినప్పటికీ ఎలాంటి స్పందనా రాలేదని పేర్కొన్నారు.ఈ మధ్యాహ్నం ఆయన ముంబైకి వచ్చారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరేతో సమావేశం అయ్యారు. సుమారు రెండు గంటల పాటు ఈ భేటీ కొనసాగింది. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో హిందువులం అని చెప్పుకొంటోన్న వారు కేదార్‌నాథ్‌లో కుంభకోణానికి పాల్పడ్డారని విమర్శించారు.ఇప్పుడు వాళ్లే.. ఢిల్లీలో కూడా కేదార్‌నాథ్ ఆలయాన్ని నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తోన్నారని, దీని పేరుతో మరో కుంభకోణానికి తెర తీయబోతోన్నారని అవిముక్తేశ్వరానంద పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్మించాలంటూ తలపెట్టిన కేదార్‌నాథ్ ఆలయం ఎప్పటికీ జ్యోతిర్లింగం కాబోదని తేల్చి చెప్పారు.ద్వాదశ జ్యోతిర్లింగాలు ఉన్నాయని, ఇందులో ఒకటి హిమాలయాల్లో వెలిసిందని శివపురాణం చెబుతోందని, అలాంటప్పుడు ఢిల్లీలో నిర్మితం అయ్యే ఆలయం జ్యోతిర్లింగ్ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. మరో కుంభకోణానికి తెర తీయడానికే ఢిల్లీలో కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణాన్ని తెర మీదికి తీసుకొచ్చారని అన్నారు.హైందవ, సనాతన ధర్మాన్ని చిత్తశుద్ధితో ఆచరించే ఉద్ధవ్ థాకరేను నమ్మించి మోసం చేశారని అవిముక్తేశ్వరానంద చెప్పారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ ఆయనను చూడాలని ప్రతి మహారాష్ట్రీయుడు కోరుకుంటోన్నారని అన్నారు. విశ్వాసఘాతకులు ఎప్పటికీ హిందువులు కాలేరని స్పష్టం చేశారు.

## 63వేల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలపై లెక్కలేవీ?



నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం గప్పాడ డిపోలో ఇసుక నిల్వలకు లెక్కలు లేకపోవడంపై స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విస్మయం వ్యక్తం చేశారు.సోమవారం ప్రభుత్వ ఇసుక డిపోను ఆయన పరిశీలించారు. 63వేల మెట్రిక్ టన్నుల నిల్వలపై దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని గనులశాఖ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఆదేశించారు. ఈ ఇసుక నిల్వలు ఎవరు తెచ్చారో అధికారులు చెప్పలేకపోతున్నారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. ఆ తర్వాతే ఇసుక ప్రజలకు సరఫరా చేయాలని సూచించారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# నకిలీ విత్తనాల విక్రయాలపై అధికారులు ఉక్కు పాదం మోపాలి: జిల్లా కలెక్టర్ వెంకట మురళి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 15 : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలపై అధికారులు అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి కలెక్టరేట్ కు వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 112 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలో ఉన్న వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని కలెక్టర్ చెప్పారు. నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రతి అర్జీని అధికారులు పరిశీలించాలని, తన పరిధిలో పరిష్కరించే అంశాలపై దృష్టి సారించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందకపోతే మరొకరితో విచారణ జరిపించాలని ఆదేశించారు. అర్జీలు పునరావృతంగా అధికారులు చిత్తశుద్ధి, నాణ్యతా ప్రమాణాలతో పరిష్కరించాలన్నారు. రేపల్లె ఆర్డీఓ పరిధిలో మూడు, విద్యుత్ శాఖలో రెండు, మునిసిపాలిటీలో మరొకటి మిగిలినవి ఆయా శాఖల్లో ఇప్పటికే 17 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మీ వద్దకు వచ్చిన బాధితులకు సాధ్యమైనంతవరకు మీ పరిధిలో న్యాయం చేయండి. అలా చేయలేకపోతే సాధ్యం కాదని వివరిస్తూ స్పష్టంగా చెప్పాలన్నారు. ఆర్ ఓ ఆర్ లో ఉన్న వివరాలు పూర్తి స్థాయిలో స్థిరంగా ఉంటాయని, చట్టాన్ని ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకం కింద పంట కాల్వలు, చెరువుల పూడికతీత పనులలో 100 రోజులు పని దినాలు తగ్గకుండా నిరుపేదలకు ఉపాధి చూపాలని అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల విక్రయాలపై అధికారులు ఉక్కు పాదం మోపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. నకిలీ విత్తనాలతో వివిధ పంటలు సాగు చేసే రైతులు, ఆక్వా రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంట కాల్వల మరమత్తు పనులపై ఎంపీడీవోలు, తహసిల్దార్లు పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రస్తుతం పశ్చిమ కృష్ణ డెల్టా నుంచి నీరు విడుదలైనందున తాగునీటి చెరువులన్నిటిని పూర్తిగా నింపాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త డంప్ చేయడం, తగుల పెట్టడం వంటివి చేయరాదని స్పష్టం చేశారు. చెత్త సంపద కేంద్రాలు నూరు శాతం వినియోగంలోకి తీసుకురావాలన్నారు. వేటపాలెంలో పశువులకు వైద్యం అందడం లేదనే ఆరోపణలపై ఆరా తీశారు. డిప్యూటేషన్ పై విశాఖ జిల్లాకు వెళ్లిన సదరు వైద్యాధికారి వేతనం నిలిపివేయాలని, తక్షణమే నోటీస్ జారీ చేయాలన్నారు. అనుమతులు లేకుండా జిల్లా అధికారులు బాపట్ల కేంద్రాన్ని దాటి వెళ్ళరాదని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు. కుష్టు వ్యాధి నిర్మూలనపై ఈనెల 18వ తేదీ నుంచి ఇంటింటా పరిశీలన జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీవో జి రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యలు ఏకరువు

రాయల్ జర్నలిజం ( లక్కిరెడ్డిపల్లి ) జూలై 15 : లక్కిరెడ్డిపల్లిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల లో రెండవ ఆదివారం నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు సమస్యలు ఏకరువు పెట్టారు. పాఠశాలలో చాలా రోజుల నుంచి నీటి శుద్ధి యంత్రం పనిచేయడం లేదని మరమ్మతులు చేయించాలని తల్లిదండ్రులు సూచించారు. విద్యార్థిని తండ్రి రమణ, సీపీ వెంకటరమణ సుబ్రమణ్యం ఆచారి మాట్లాడుతూ తన కుమార్తె గురుకులంలో ఫ్లోరైడ్ వాటర్ తాగి గొంతు కింద గడ్డలు వచ్చాయని ఫ్లోరైడ్ వాటర్ సమస్య లేకుండా చూడాలని విన్నవించారు. అంబేద్కర్ గురుకులం చుట్టూ పరిసర ప్రాంతం పిచ్చి మొక్కలతో వర్షపు నీరు నిలువ ఉండడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోవాలని తల్లిదండ్రులు విన్నవించారు. 2023 -24 విద్యా సంవత్సరంలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 18 మంది పదవ తరగతి విద్యార్థులు ఫెయిల్ అవ్వడం పై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు ఈ



విద్యా సంవత్సరం ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని అంబేద్కర్ గురుకులం ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ విజయకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల మార్కుల పురోగతి సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఇవ్వడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు , తల్లిదండ్రుల వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు విద్యా పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని తల్లిదండ్రులు సూచించారు, సుమారు 640 మంది విద్యార్థినియులు కు 422 మంది పాఠశాలకు హాజరు అవుతున్నారు. తల్లిదండ్రులు అడిగే ప్రశ్నలకు ఇన్చార్జి ప్రిన్సిపాల్ సమాధానముగా నాడు నేడులో నిధులు మంజూరు అయిన లక్షా పదహారు వేల రూపాయలు ఖర్చు చేయలేదని చెప్పారు. తల్లిదండ్రులు సమావేశంలో సూచించే సమస్యలు, మీటింగ్ మినిట్స్ నిర్వహించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ విజయ తమ సిబ్బందితో సమావేశం ముగిసిన తర్వాత ఆరు బయట ఉన్న తల్లిదండ్రులతో సంతకాలు తీసుకున్నారు, స్కూల్ ప్రహరీ గోడ కొంత భాగం కూలిపోవడం త్వరగా నిర్మాణం పనులు చేపట్టాలని తల్లిదండ్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ విజయ, సి పరిమళ పీజీటి , ఏ లక్ష్మీదేవి హెల్త్ సూపర్వైజర్ , వరలక్ష్మి జూనియర్ లెక్చరర్, గెస్ట్ టీచర్లు పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలి



రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 15 : అన్నమయ్య జిల్లాను కుష్టు వ్యాధి రహితంగా రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో జేసీ అధ్యక్షతన కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం అమలులో భాగంగా.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జూలై 18 నుంచి ఆగస్టు 2 వరకు కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న ఎడల ఇంటి వద్దకు ఆరోగ్య కార్యకర్తలు పరీక్ష చేయడానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా చూపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలేదా ఆరోగ్య కార్యకర్త వద్ద ఎండిటి మందులు ఉచితంగా లభిస్తాయన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపును పటిష్టంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కె. కొండయ్య మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం లో భాగంగా మొత్తము 1237 టీములు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని వ్యాధి లక్షణాలు పరిశీలిస్తారన్నారు. ఈ సర్వే పరిశీలించడానికి 502 మంది సూపర్వైజర్లు నియమించారన్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ.ఈ సర్వేలో అనుమానంగా ఉన్న వారిని గుర్తించి వైద్యాధికారులు పరిశీలించి వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మల్టీ డ్రగ్ థెరపీ మందులు వెంటనే అందజేస్తారన్నారు. కుష్టు వ్యాధికి సంబంధించిన మందులు ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభిస్తాయన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు ఆరోగ్య సిబ్బందికి టీములకు సర్వేలో ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ప్రాథమిక దశలోనే ఈ వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స ఇప్పించగలిగితే అంగవైకల్యం నివారించవచ్చునన్నారు. అనంతరం కుష్టు వ్యాధి ప్రచార పోస్టర్లను, పాంప్లెట్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. కుష్టు వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సలపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని జేసి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ , డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి గారు పారామెడికల్ అధికారి రవికుమార్ , డిప్యూటీ పారామెడికల్ అధికారులు శంభు ప్రసాద్ వేణుగోపాల్ మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 15 : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం ను ఎన్ఎస్ఎస్ యూనిట్స్ మరియు ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 15న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం జరుపు తున్నారని సాంకేతిక వృత్తి విద్యా మరియు శిక్షణ సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు యువతకు ఉపాధి మరియు వ్యవస్థాపకత కోసం నైపుణ్యాలను సమకూర్చడం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకునే అవకాశం గా ఈ రోజును జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం శాంతిని నిర్మించడంలో మరియు సంఘర్షణను పరిష్కరించడంలో యువకులు పోషించే కీలక పాత్రను నేపథ్యం గా తీసుకున్నారని ఈ సందర్భంగా చెప్పారు. కళాశాల ఐఐసీ కన్వీనర్ డాక్టర్ సిహెచ్.లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ స్టార్ట్ అప్ కంపెనీలు యొక్క ఆవశ్యకత అందుకు కావలసిన నైపుణ్యత, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వములు అందిస్తున్న పథకాల గురించి మరియు శిక్షణ గురించి వివరంగా విద్యార్థులకు తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు మాట్లాడుతూ ఉపాధి కల్పన కు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవడం వల్ల యువకులు ఉద్యోగ విపణిలో మరింత పోటీ తత్వం పెంపొంది, అర్థవంతమైన ఉపాధిని పొందే అవకాశాలను పెంచుకోవడం తోపాటు విజయాన్ని సాధించడంలో ఎంతో సహాయపడుతుందని తెలిపారు. నైపుణ్యం తోపాటు విద్యావంతులైన యువజన జనాభా వలన ఆర్థిక ఆవిష్కరణకు, ఉత్పాదకత కు మరియు అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమమునకు ఐఐసీ మెంబర్స్ లెనిన్ బాబు, గణపతి ప్రసాద్ మరియు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ కె రాజేంద్ర, వై శృతి , అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# 15 నెలల జీతం కోసం కలెక్టరేట్ కదంతొక్కిన ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు

రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 15 : అన్నమయ్య జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది15 నెలల బకాయి జీతాల కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి విన్నవించుకోవడం జరిగింది. సోమవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రకృతి వ్యవసాయ%శీ% లో పనిచేస్తున్న అన్నమయ్య జిల్లా 450 మంది ఉద్యోగులు సిఐటియు ఆధ్వర్యంలో డి యం హెచ్ ఓ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట భారీ మానవహారం తో పెండింగ్ వేతనాల కోసం నిరసన వ్యక్తం చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవేతనం లేక మా కుటుంబాల పోషణ, మా పిల్లల చదువులు,ఆరోగ్యం మరియు మా కుటుంబ అవసరాలకు చాలా ఇబ్బందులు పడుతున్నదృష్ట్య, జిల్లా అధికారులు మరియు రాష్ట్ర అధికారుల దృష్టికి పలు దఫాలుగా మా సమస్యలు విన్నవించినప్పటికి గౌరవ వేతనాలు మేము వేయబోతున్నాము అధైర్య పడవద్దు అని పదేపదే హామీ ఇస్తూ కాలయాపన చేస్తూ 15 నెలల గౌరవ వేతనాలు ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్టు వారు జీతాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుకర్ సిద్దయ్య లు మాట్లాడుతూ పెద్ద ఎత్తున ధర్నాలు చేసిన ఫలితంగా కేవలం రెండు నెలలు మాత్రమే జీతాలు ఇచ్చి చేతులు దులుపుకున్నరన్నారు. ఒక్కొక్క రికి 5 నుండి 7 లక్షలు రావాల్సి ఉందని చేసిన రుణాలకు వడ్డీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికైన మా 15నెలల




బకాయి వేతనాలు ఇచ్చి ఆదుకోవాలనితెలిపారు. పిల్లల చదువులకు ఇంటిఅద్దెలతో పాటు చేసిన అప్పుకు వడ్డీ చెల్లించలేక ఇక్కట్లకు గురవుతున్నట్టు తెలిపారు. జేసీ గారుపెండింగ్ జీతాల విడుదలకు అధికార యంత్రాంగం తో మాట్లాడి పరిష్కారం కొరకు కృషి చేస్తామని తెలిపారు. పెండింగ్ జీతాల కొరకు దశల వారి ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రవీంద్ర రామయ్య వంశీ ధనశేఖర్,ఖాదర్బీ పద్మజ,యస్ వినాగరాజు రమణ, రామాంజులు, కృష్ణయ్య వెంకటరామిరెడ్డి,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె. నాగబసిరెడ్డి మరియు ప్రకృతి ఉద్యోగులు పాల్గొన్నారు.

# ములాఖాత్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయండి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 15 : నేడు సాయంత్రం 4:30 కి బాపట్ల పట్టణం విజయ లక్ష్మిపురం లోనీ రోటరీ కళ్యాణమండపం సమీపంలో ఉన్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా మొదటి సారి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి సంబంధించిన బాపట్ల మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మరియు బ్యాంక్ ఉన్నతాధికారులు బాపట్ల జిల్లా అసోసియేషన్ ఆఫీసు లో ఏర్పాటు చేసిన బ్యాంక్ అధికారులతో మాజీ సైనికుల ములాఖత్ అనే సమావేశం నిర్వహిస్తున్నట్లుగా బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంభశివరావు తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంక్ వైపు నుండి మాజీ సైనికులకు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు సంబంధించిన అనేక అంశాల మీద చర్చ జరుగుతుందన్నారు. మాజీ సైనికులకు వర్తించు లోన్ లు, పెన్షన్ అకౌంట్ ను అనేక సదుపాయాలు కలిగిన డిఫెన్స్ శాలరీ కి సంబంధించిన డిఎస్పి అకౌంట్ గా మార్చుకొనుట గురించి, మాజీ సైనికుల మరియు విడోస్ అదేవిధంగా వార్ విడోస్ లు బ్యాంక్ నుండి ఎదుర్కొంటున్న అనేక పెన్షన్ సంబంధిత సమస్యల పరిష్కారాల కోసం, మాజీ సైనికులకు స్టేట్ బ్యాంక్ అందించు సదుపాయాలు మొదలగు అనేక విషయాల మీద అవగాహన కల్పించి మన సందేహాలను నివృత్తి చేయటానికి ఇది ఒక చక్కటి సదావకాశంగా ఉపయోగించు కోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఈ సమావేశంలో పాల్గొని బ్యాంక్ అధికారులతో మాజీ సైనికుల ములాఖాత్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

# అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం ( కర్లపాలెం ) జూలై 15 : ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి ఎంతో పేదరికంలో జీవనం సాగిస్తున్న మల్ల జ్యోతి కుటుంభం సర్వం కోపోవడం ఎంతో బాధాకరమని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రాణాలతో మిగిలిన దిండు వారి పాలెం పంచాయితీ అక్కిరాజు దిబ్బ గ్రామంలో గల బాధితురాలు మల్ల జ్యోతి కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాదితురాలికి ఆర్గనైజేషన్ తరపున 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ ఈ సందర్భంగా అధ్యక్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగి కట్టుబట్టలతో రోడ్డుపై నిలిచిన బాధితులకు తమ ఆర్గనైజేషన్ ద్వారా సభ్యుల సహకారంతో కొంతమేర చిన్నపాటి సహాయాన్ని అందజేశామని చెప్పారు. బాధితురాలు కూతురు నిండు గర్భిణీతో ఉండగా ప్రసవం కోసం అప్పుగా తెచ్చుకున్న నగదు కూడా కాలిపోయి, నివాసంలోని సామాను కూడా కాలిపోయి ఇబ్బందుల్లో ఉన్న బాధితురాలు జ్యోతి కి పలువురు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు.అధికారులు కూడా స్పందించి మల్లా జ్యోతి కి తగిన న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి,నందిపాటి శ్రీరామ్ సునీల్, ట్రెజరర్ సువర్ణ రాజు,సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు,కందుల శ్రీకాంత్,యాశం రాజా రమేష్, భీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 15 : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరిధిలో విచారణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 43 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను అడిషనల్ ఎస్పీ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిఐ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఉచిత ఇసుక విధానం

- ఇసుక సరఫరాపై ఏవైనా ఫిర్యాదులు ఉన్నా, అనధికారిక తవ్వకాలు నిరోధానికి జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటు
- టోల్ ఫ్రీ నెంబరు 1800-425-6025, జిల్లా మైనింగ్ కార్యాలయంలో 08812-234014




ఏలూరు , జులై 15 (రాయల్ జర్నలిజం):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా, పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. సోమవారం స్థానిక గోదావరి సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శాండ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలో ఇసుక డిసిల్టింగ్ కోసం నీటిపారుదల శాఖ సిఇ నుండి ఇసుక సాధ్య, సాధ్యాల నివేదికలను పొందాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక విధానాన్ని మరింత పటిష్టంగా అమలు చేసే దిశగా ఇసుక అక్రమ వెలికితీత, రవాణాచేసే చర్యలను నిరోధించేందుకు జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ ను మైన్స్ ఎడి కార్యాలయంలో 1800-425-6025 టోల్ ఫ్రీ నెంబరుతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అక్రమ, అనధికారిక త్రవ్వకాలపై ఉక్కుపాదం మోపుతూ అటువంటి వాటిని నిరోధించేందుకు నిర్ధేశించిని జరిమానాలకు సంబంధించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నిషేధిత ప్రాంతాలైన అనగా భూగర్భజల నిర్మాణాలు, వంతెనలు, డ్యామ్ లు, రైల్వే లైన్ల నుండి 500 మీటర్ల లోపల అక్రమ, అనధికార త్రవ్వకాలకు పాల్పడే అవకాశంవున్న ప్రాంతాలను గుర్తించి అటువంటి చోట్ల పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సంబంధిత ఆర్డిఓలు, పోలీస్, సెబ్, మైనింగ్ డిపార్ట్ మెంట్, జిల్లా పంచాయితీ ఈ విషయంలో సమన్వయంతో పనిచేసి గట్టి నిఘా ఉంచాలన్నారు. చట్ట విరుద్ధమైన మైనింగ్, స్టాకింగ్, హోర్డింగ్, అమ్మకం, బ్లాక్ మార్కెట్ కు పాల్పడే వ్యక్తులపై ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఈ కార్యక్రమాలకు వినియోగంచే వాహనాలను సీజ్ చేయడంతోపాటు జరిమానాలను విధించాలన్నారు. మైన్స్ విభాగానికి ఇసుక సమస్యలపై, ఫిర్యాదులపై అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. సరైన రశీదు లేకుండా ఇసుక రవాణా జరుగకుండా చూడాలని, ఈ సమయంలో సొంతఇళ్ల నిర్మాణాల కోసం ఇసుక తీసుకువెళ్లే ప్రజలను ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా చూడాలన్నారు. అదే విధంగా డివిజనల్ స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఐటిడిఎ పివో యం. సూర్యతేజ, జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, సెబ్ జాయింట్ డైరెక్టర్ ఎన్. సూర్యచంద్రరావు, ఆర్డిఓలు ఎన్ఎస్ కె ఖాజావలి, వై. భవానీశంకరి, కె. అద్దయ్య, మైనింగ్, రవాణా, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడు కేసులను ఛేదించిన పోలీసులు

- నాలుగు లక్షల విలువ గల 133 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

కాకినాడ, , జులై 15 (రాయల్ జర్నలిజం):కాకినాడ సిటీ పరిధిలోని మూడు పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను కాకినాడ పోలీసులు ఛేధించినట్లు కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. అలాగే కాకినాడ వన్ టౌన్ పరిధిలో జరిగిన బంగారు వస్తువుల దొంగతనం కేసును ఛేధించి సుమారు నాలుగు లక్షల విలువగల133 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చెప్పారు. ఈ విషయాలపై కాకినాడలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ సోమవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత నెల 26వ తేదీన రాజాజీ వీధిలో బంగారు దుకాణం నడుపుతున్న సుధీర్ కుమార్ చౌహాన్ అనే వ్యక్తి బంగారు వస్తువులు వేరు వేరు ప్రదేశాల్లో తయారు చేయించి వాటిని కాకినాడలో అమ్ముతున్నారని గత నెల 26వ తేదీన రంగనాధన్న అనే వ్యక్తి బంగారు వస్తువులు తీసుకుని కోయంబత్తూరు నుండి వచ్చినట్లుచెప్పారు. ఆ వస్తువులు తయారీ ఫిర్యాది చౌహాన్కు నచ్చకపోవడంతో వాటిని తిరిగి అతనికి ఇచ్చి రంగనాథన్ను సామర్లకోటలో రైలు ఎక్కించటానికి 26వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి దగ్గరికి వచ్చారన్నారు. అక్కడ ఫిర్యాది వద్ద ఉన్న బ్యాగును కత్తిరించి ఆ బ్యాగులో ఉన్న నాలుగు లక్షల విలువచేసే 133 గ్రాములు బంగారంను దొంగతనం చేసినట్లుగా చౌహాన్ ఫిర్యాదు ఇచ్చారన్నారు. దీనిపై వన్ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా సోమవారం కాకినాడ దేవాలయం వీధిలో ఉన్న సహకార బ్యాంకు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న విశాఖపట్నంనకు చెందిన అరటికట్ల తారకేశ్వరరావు, కరణం సత్తిబాబులను అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరి వద్ద ఉన్న సుమారు నాలుగు లక్షల విలువ చేసే 133 గ్రాములు బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే కాకినాడ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 13వ తేదీన కాకినాడ చిట్టిబోయిన ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి కుంభాభిషేకం వద్ద చేపలు కొనుగోలు చేసి తిరిగి వస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ను అడ్డుగా ఆపి అతన్ని భయపెట్టి బెదిరించి 30 వేల రూపాయలు లాక్కుని పారిపోయాడన్నారు. దీనిపై పోర్ట్ పోలీసులు కేసు నమోదు చేయగా పోలీసుల సహకారంతో శనివారం తిరుపతికి చెందిన వాయిల వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అరెస్టు చేశామని, అతని నుండి నగదును రికవరీ చేసే సమయంలో వెంకటేశ్వర్లు బండిలో తెల్లకోటు, స్టెతస్కోప్ ఉండడంతో ముద్దాయిని విచారించామన్నారు. ఈ విచారణలో ముద్దాయి వెంకటేశ్వర్లు తాను చాలా చోట్ల ప్రభుత్వ ఉద్యోగునని, డాక్టర్గా పనిచేస్తానని చెప్పి అనేక మోసాలకు పాల్పడ్డారన్నారు. వెంకటేశ్వర్లుని ఆర్గనైజర్ క్రిమినల్గా గుర్తించి అతన్ని రిమాండ్కు పంపించినట్లు చెప్పారు. అలాగే కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17వ తేదీన చెందిన వెంకటేశ్వరరావు అనే వ్యక్తి పోలీస్ స్టేషన్కి వచ్చి కాకినాడ రేచర్ల పేటకు చెందిన తెలుగు రాజేష్, వలసపాకలకు చెందిన బక్కే కిషోర్ అనువార్లు తన దగ్గరకు వచ్చి ఒక్కొక్కరికి రోజుకి రెండు కార్లు, సెల్ఫ్ డ్రైవింగ్ రెండు వేలు అద్దె చెల్లించేలాగా మాట్లాడి తన వద్ద ఉన్న కార్లను తీసుకెళ్లారన్నారు. ఆ తర్వాత వారం రోజుల తర్వాత నుండి అద్దె సక్రమంగా చెల్లించకుండా అద్దె కోసం అడిగితే కాలయాపన చేయడంతో పోలీసులకు వెంకటేశ్వర ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై పోలీసులు విచారణ చేయగా రెండు కార్లు వేరే వారి వద్ద తాకట్టు పెట్టి దీనికి ఒక్కొక్కటి లక్ష రూపాయలు చొప్పున తీసుకున్నట్లు తెలియ జేసారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి విచారించగా గతంలో వీరు ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు గుర్తించడంతో తెలుగు రాజేష్, బక్కే కిషోర్లను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఇదే తరహాలో వీరు ఏడు కారులను వారి వద్ద నుండి రికవరీ చేసి ఆ కార్ల యజమానులకు అందించినట్లు తెలిపారు. ఈ



సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా ఇన్కమ్ టాక్స్ లేక మరే అధికారి అని చెప్పి డబ్బులను డిమాండ్ చేసినట్లయితే వారి తాలూకా గుర్తింపును నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. తాకట్టుదారులు ఆ వాహనానికి చెందిన సరైన ధ్రువపత్రాలా కావా అనేది నిర్ధారణ చేసుకోవాలని చెప్పారు. తాను ఎస్పీగా చేసిన సుమారు ఏడాది కాలం కాకినాడ జిల్లా ప్రజల ఆదరణ పొందాలని ఆనందంగా గుంటూరు జిల్లాకు ఎస్పీగా బదిలీపై వెళ్లడం సంతోషం కలిగించిందని సతీష్ కుమార్ తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీగా సేవలందించి బదిలీపై వెళ్తున్న సతీష్ కుమార్న దూసర్లపూడి రమణరాజు శాలువా వేసి దేవుని చిత్ర పటాన్ని అందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఎంవిజె భాస్కరరావు, కాకినాడ డిఎస్పి కే హనుమంతరావు, పోర్టు సీఐ వివిఎల్వికే సుమంత్, వన్ టౌన్ సిఐ వి సురేష్ బాబు, త్రీ టౌన్ సిఐ కే భగవాన్, ఎస్సైలు పి చినబాబు, ఓ పుల్లయ్య, కానిస్టేబుళ్లు, హెచ్సీలు తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ హబ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్, కుట్టు మిషన్ల పంపిణీ

రాయల్ జర్నలిజం(రాయచోటి) జులై 15: మహిళలు కుట్టు మిషన్ల ద్వారా ఉపాధి పొంది తమ కాళ్లపై నిలబడి ఆర్థికంగా ఎదగాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ యూత్ స్కిల్ డే సందర్భంగా స్కిల్ హబ్ లో టైలరింగ్ లో శిక్షణ పొందిన 60 మంది నిరుద్యోగ మహిళలకు శిక్షణా సర్టిఫికెట్స్ మరియు 25 మంది మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్ హుబ్స్ లో శిక్షణ తీసుకొని యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం యువత ఉద్యోగాలు పొందేలా చాలా పథకాలను చేపట్టిందని, అందులో భాగంగానే నైపుణ్య హబ్ లను ఏర్పాటు చేసిందని, జిల్లా యువత ఇటువంటి సౌకర్యాలను ఉపయోగించుకొని, ఉన్నత ఉద్యోగాలు పొందాలని



అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రమశిక్షణ అలవరుచుకొని ఇష్టంతో కష్టపడి చదివి అన్ని రంగాలలో పట్టుసాధించి నైపుణ్యత కలిగి ఉంటే ఉద్యోగం మనల్ని వెతుక్కుంటూ వస్తుందన్నారు. ఆ దిశగా నైపుణ్యం విషయంలో కూడా యువతీ, యువకులు సీరియస్గా ముందుకు సాగాలన్నారు. మహిళలు వీటి ద్వారా ఉపాధి పొంది తమ కుటుంబానికి ఆసరాగా నిలబడాలని సూచించారు.శిక్షణ తీసుకున్నా మహిళలు మాట్లాడుతూ, యువతీ యువకులకు స్కిల్ హబ్ ఏర్పాటు చేసి స్కిల్ హబ్ లో శిక్షణ పొంది వారికి ఉపాధి పొందే విధంగా, కుట్టు మిషన్లు పంపిణీ చేయడానికి సహకరించినటువంటి జిల్లా జాయింట్ కలెక్టర్ గారికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి సీఈవో గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, జిల్లా అధికారి వ్. లక్ష్మిపతి మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ. నాగేశ్వర రావు . ఇతర అధికారులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్

ఏలూరు,జులై 15 : కర్నూలులో జరిగిన 9వ సబ్ జూనియర్, జూనియర్స్, రాష్ట్ర స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో ఏలూరు జిల్లాతరపున పాల్గొని బంగారు, రజిత,కాంస్య పతకాలు పొందిన స్విమ్మింగ్ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి,జెసి బి.లావణ్య వేణి లను మర్యాదపూర్వకంగా విజేతలు కలిసారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్ లో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి మరిన్ని పతకాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి కూడా క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారుల వెంట డిఎస్ డిఓ బి. శ్రీనివాసరావు, జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ సెక్రటరీ ఐ. మల్లిఖార్జునరావు తదితరులు ఉన్నారు. సబ్ జూనియర్ విభాగంలో డి. స్వామినాయుడు, స్విమ్మింగ్ లో వివిధ విభాగాల్లో 5 బంగాలు పతకాలను గెలుచుకున్నారు.

# మెరుగైన విద్య బోధన ద్వారా విద్యార్థులను ప్రయోజకులను చేయాలి

భీమవరం , జులై 15 (రాయల్ జర్నలిజం ): మెరుగైన విద్య బోధన ద్వారా విద్యార్థులను ప్రయోజకులను చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ను కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమావేశమై కాంట్రాక్ట్ అధ్యాపకుల బదిలీలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ విద్యార్థులకు కళాశా స్థాయిలో మెరుగైన విద్యను అందిస్తే ప్రయోజకులవుతారని, ఇందుకు అధ్యాపకులు కృషి చేయాలన్నారు. కళాశాల స్థాయిలో ఉద్యోగ అవకాశాలు వస్తే వారు ఆర్థికంగా మెరుగైన రీతిలో ఉండటంతో పాటు, కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని అన్నారు. కళాశాలలో చేరడానికి వచ్చినప్పుడే ఏ కోర్సు అయితే వారికి ప్రయోజనం ఉంటుందో సూచనప్రాయంగా అవగాహన కల్పించాలన్నారు. డిగ్రీ చదువుతూనే వివిధ కంప్యూటర్ కోర్సులు నందు శిక్షణ పొందేలా చూడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నైపుణ్యా అభివృద్ధి పెంపొందించుకునేందుకు తగిన సూచనలు అందజే యాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లాలో ఉన్న ఏడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 26 మంది కాంటాక్ట్ అధ్యాపకులు పనిచేస్తున్నారని, వారు సర్వీస్ కొనసాగింపుకు చర్యలు తీసుకుం టున్నట్టు డిఆర్ఓ తెలిపారు. ఈ సమావేశంలో పాలకొల్లు ఏ.ఎస్.ఎన్.ఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజరాజేశ్వరి, డిఎన్ఆర్ ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శోభారాణి, పెంటపాడు డి ఆర్ జి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వరరావు, దుంప గడప వివి గిరి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి యోగేశ్వరరావు, గణపవరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల కుమారి, తణుకు ఎస్.సి.ఐ.ఎం కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్కే ఫణీంద్ర, భీమవరం ఆర్ ఆర్.డి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జ్ఞాన ప్రసూన్న పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలోని పలు చికెన్ సెంటర్ దుకాణాలు తనిఖీ



రాయల్ జర్నలిజం ( రాయచోటి) జులై 15 : రాయచోటి పట్టణంలోని పలు చికెన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ కమీషనర్ వాసు బాబు ఆధ్వర్యంలో పట్టణం లోని ఎస్ .యెన్ కాలని, బంగ్లా, ఠానా, సుండుపల్లి రోడ్ లోని పలు దుకాణలు తనిఖీ చేసి,నిర్వాహకులకు కౌన్సిలింగ్ దుకాణాల వెలుపల, లోపల అపరిశుభ్ర వాతావరణం లేకుండా పరిశుభ్రత పాటించాలని వారు సూచనలు చేశారు. ప్రజారోగ్యము తో చలగాటం ఆడితే కఠినంగా వ్యవహారిస్తామని హెచ్చరించారు. భారీ జరిమానాలతో పాటు దుకాణాల సీజ్ కు కూడా వెనకాడ బోమని స్వభావించారు. తనిఖీల్లో పాల్గొన్నమున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, ఫుడ్ సేఫ్టీ సిబ్బంది సీతారామయ్య, శివమల్ రెడ్డి,శానిటరీ కార్యదర్శులు, నాగార్జున, డా శివ కుమార్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ నుండి ఇండియా కు రానున్న ప్రవాస ఆంధ్రుడు



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై15 : ఈ నెల 13వ తేదీన పత్రిక లో కువైట్ నుండి ఇండియా కు పంపాలని పవాస్ ఆంధ్రుడు వేడుకోలు అను వార్త ప్రచురితం కావడంతోకువైట్ కష్టాల్లో ఉన్న తెలుగువాడి బాధను గుర్తించి స్వంధించిన ఎంబసి అధికారులు, మన తెలుగు తేజం జిలకర మురళి రాయల్ అతనికి సంబంధించిన స్పాన్సర్ మాట్లాడిన అధికారులు అతి త్వరలో ఇండియా కు పంపించే ప్రయత్నం లో ఉన్న మన అధికారులు, ఇండియన్ ఎంబసి వారు ఇచ్చిన వివరాలు ప్రకారం అన్నమయ్య జిల్లా వాయాల్పడు మండలం చింతపర్తి గ్రామంకు చెందిన %జ%. శివ మన ఇండియన్ ఎంబసి షెల్టర్ లో క్షేమం గా ఉన్నాడని తెలపడం జరిగింది. దీంతో పత్రికలకు వారు అభినందనలు తెలిపారు.

# స్కిల్ డెవలప్మెంట్ విద్యార్థులకు ఉచిత శిక్షణ

రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 15 : ప్రపంచ యువ నైపుణ్య దినోత్సవ సందర్భంగా అన్నమయ్య జిల్లా, రాయచోటిలో గల శివ సాయి టెక్నాలజీస్ కంప్యూటర్ శిక్షణా కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మాజీ టీటీడీ బోర్డు మెంబర్ సుగవాసి ప్రసాద్ బాబు చే సర్టిఫికెట్లు ప్రధాన కార్యక్రమం దిగ్విజయం గా జరిగింది.గత కొంత కాలం గా రాయచోటి పట్టణం లో కంప్యూటర్ లో ఉత్తమ భోధన ఇస్తూ అనేకమంది నీ సాఫ్ట్వేర్ రంగం లోకి పంపిన ఘనత శివ సాయి టెక్నాలజీస్ సొంతం. చాలా మంది విద్యార్థులు శివ సాయి టెక్నాలజీస్ లో చేరి కంప్యూటర్ లో ఉత్తమ శిక్షణ పొంది టెక్నాలజీ రంగంలో రాణిస్తూ ప్రస్తుత పోటీ రంగం లో దూసుకు పోతున్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా శివ సాయి టెక్నాలజీస్ లో ఉచిత కంప్యూటర్ కోర్సులు నేర్చుకునే సదుపాయం ఉంది.కావున అర్హులు గల విద్యార్థులు ఉచితం గా మా శివ సాయి టెక్నాలజీస్ నందు కంప్యూటర్ కోర్సులు నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నాం అని ఆ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శివ సాయి కృష్ణ పాటుకూరి , డైరెక్టర్ మధు బాబు పాటుకురి తెలిపారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఇండస్ట్రీలో ఆడపిల్లకు అన్యాయం జరిగితే పవన్ కల్యాణ్ స్పందించరా..?

అమరావతి : హీరో రాజ్ తరుణ్ -లావణ్య వివాదం తెలిసిన విషయమే.రాజ్ తరుణ్‌తో 11 ఏళ్ల నుంచి రిలేషన్ ఉన్నానని ..తామిద్దరం గుడిలో పెళ్లి కూడా చేసుకున్నామని చెప్పి పెద్ద షాకిచ్చింది.మధ్యలో ఓ హీరోయిన్ రావడంతో ఆమెతో ఎఫైర్ పెట్టుకుని వెళ్లిపోయాడని చెప్పుకొచ్చింది. లావణ్య చేసిన ఆరోపణలపై తాజాగా రాజ్ తరుణ్ స్పందించారు. నేను ఒకప్పుడు లావణ్యతో రిలేషన్‌తో ఉన్న మాట వాస్తవమేనని రాజ్ తరుణ్ చెప్పుకొచ్చాడు. అయితే 2016-17 తర్వాత ఆమెతో తనకు నాకు ఎటువంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చాడు.ఇదే సమయంలో లావణ్య మరోసారి మీడియా ముందుకొచ్చి రాజ్ తరుణ్‌పై ఆరోపణలు చేసింది. బిగ్ బాస్ బ్యూటీ అరియానాతో రాజ్ తరుణ్ ఎఫైర్ నడిపాడాని ఆరోపించింది. వీరిద్దరు కాల్ చేసుకుని మాట్లాడుకునేవారని , ఈ విషయం నటుడు రాజా రవీంద్రకు కూడా తెలుసునని ఆమె చెప్పుకొచ్చింది. తనకు న్యాయం కావాలని అవసరం అయితే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని ఆయనకు తెలియజేస్తానని లావణ్య తెలిపింది.అందుకే న్యాయం కోసం నేను ఆయన వద్దకే వెళ్తానని లావణ్య తెలిపింది. రాజ్ తరుణ్ -లావణ్య వివాదం ఇండస్ట్రీలో పెద్ద వివాదంగా మారింది. కేసు మాఫీ కోసం రూ.5 కోట్లు ఇస్తామని ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. దీంతో ఇది మరింత ముదిరేలా కనిపిస్తోంది. అయితే ఈ ఘటనపై పవన్ కల్యాణ్ ఇప్పటి వరకు స్పందించకపోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆయన కేవలం హీరోగా ఉండి ఉంటే స్పందించకపోయిన ఎవరూ పెద్దగా పట్టించుకునేవారు కాదు.పవన్ ప్రస్తుతం ఏపీకి డిప్యూటీ సీఎం. తాను ఉంటున్న ఇండస్ట్రీలో ఓ యువతి బయటకు వచ్చి..తనను ఓ హీరో మోసం చేశాడంటూ తనకు జరిగిన అన్యాయం గురించి రోడ్డెక్కి మరీ ఆందోళన చేస్తోన్నప్పటికి , ఇండస్ట్రీ నుంచి ఒక్కరు కూడా స్పందించకపోవడం నిజం దారుణమనే మాటలు వినిపిస్తున్నాయి. టిక్కెట్ల రేట్లు తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వాలను ప్రశ్నించే వారంతా , దీనిపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ సైతం ఇప్పటి వరకు స్పందించలేదు. ఆయన ఇప్పటికైనా స్పందించి లావణ్యకు న్యాయం జరిగేలా చూడాలని సినీ అభిమానులు కోరుకుంటున్నారు.

# ఏపీలో మధ్యంతర ఎన్నికలు?: హింట్ ఇచ్చిన సాయిరెడ్డి

అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు.విశాఖపట్నంలో ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన.. పార్టీ సీనియర్ నేత జూపూడి ప్రభాకర్‌తో కలిసి మాట్లాడారు. ఏపీలో మధ్యంతర ఎన్నికలు వస్తాయనే సంకేతాలను ఇచ్చారు. ఢిల్లీ రాజకీయాలపై గట్టి పట్టు ఉన్న విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సంకీర్ణ కూటమికి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ లేకపోవడం, భాగస్వామ్య పక్షాలతో బొటాబొటి మెజారిటీతో అధికారంలోకి రావడం వంటి పరిణామాల మధ్య ఎప్పుడైనా, ఏదైనా జరగొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి.అటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తరచూ బెంగళూరుకు వెళ్లివస్తోండటం సైతం మధ్యంతర ఎన్నికల వార్తలకు బలాన్ని ఇచ్చినట్టవుతోంది. అదే సమయంలో- రాజ్యసభ సభ్యుడైన విజయసాయి రెడ్డి.. మధ్యంతర ఎన్నికల ప్రస్తావనను తీసుకుని రావడం చర్చనీయాంశమౌతోంది.రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు వస్తే తామే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు. అయిదేళ్ల తరువాత ఎన్నికలు జరిగినా లేద మధ్యంతరం వచ్చినా తమ విజయాన్ని ఎవరూ ఆపలేరని ఆయన తేల్చి చెప్పారు. తాము ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

# చంద్రబాబు విషయంలో రేవంత్ రెడ్డికి హెచ్చరిక?



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకి బిఆర్ఎస్ పార్టీ నుండి నేతలు వలస బాట పట్టడంతో కాంగ్రెస్ కార్యకర్తల నుండి అసహనం వ్యక్తం అవుతున్నట్టు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి.ఇటీవల కాంగ్రెస్, టీడీపీ సీఎంల కలయికతో రేవంత్ రెడ్డి చంద్రబాబుకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, చంద్రబాబు సలహాలు, సూచనలతో చాలామంది నేతలు పార్టీ మారుతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.

**కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ పుట్టిన రోజున షాకింగ్ ఫ్లెక్సీ :** అంతేకాదు కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి, టిడిపి కూటమి సీఎం చంద్రబాబు ఇద్దరూ ఒకటే అన్నట్టు చర్చ జరుగుతుంది. తాజాగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పుట్టినరోజు సందర్భంగా వెలసిన పోస్టర్లపై ఓవైపు చంద్రబాబు ఫోటో, మరోవైపు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టడం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఒకరికొకరు అంటకాగుతున్నారని అసహనం వ్యక్తం అవుతుంది.

**సోషల్ మీడియాలో రేవంత్ టార్గెట్ గా పోస్టులు :** దీంతో సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ కాంగ్రెస్ వాట్సాప్ గ్రూపులో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బ్రతికించుకున్న వారికి విలువ ఇవ్వండి.. బ్రతకడానికి కాంగ్రెస్ లోకి వచ్చిన వారికి కాదు అంటూ, మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు, నాయకులకు గుర్తింపు ఇవ్వాలంటూ పోస్ట్ లు పెడుతున్నారు.

**కాంగ్రెస్ లో టీడీపీలో పని చేసిన వారు, చంద్రబాబు శిష్యులు :** గతంలో టీడీపీలో పని చేసిన వారిని, చంద్రబాబు శిష్యులను కాంగ్రెస్ లో చేర్చుకుని, కాంగ్రెస్ నే నమ్ముకున్న వారికి అన్యాయం చేస్తున్నారనిసోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు 64 స్థానాలను కట్టబెట్టి అధికారాన్ని ఇచ్చారని, మీరు తీసుకునే నిర్ణయాలతో మళ్ళీ గత ప్రభుత్వానికి పట్టిన గతే మన ప్రభుత్వానికే పట్టేలా ఉందని సోషల్ మీడియాలో అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్ కార్యకర్తల వార్నింగ్.. పోస్టులు :** బండిలో పెట్రోల్ లేకున్నా, మూడు పూట్ల తిండి లేకున్నా, పదేళ్ల అరాచకంపై పోరాటం చేస్తే కేసులు పెట్టినా, ఇళ్లకు వచ్చి బెదిరించిన తట్టుకున్నామన్నారు. మన పాలనలో సంతోషంగా ఉంటామని భావించామని, కానీ మేము ఎవరికి వ్యతిరేకంగా పోరాటం చేసామో వాళ్లనే పార్టీలో చేర్చుకుంటున్నారని పేర్కొని, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీస్తున్నారని పోస్టులు పెడుతున్నారు.

**రేవంత్ కు హెచ్చరిక :** ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ఒకసారి ఆలోచించి నిర్ణయాలు మార్చుకోవాలని లేదంటే గత ప్రభుత్వానికి పట్టినగతే పడుతుందంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కాంగ్రెస్ కార్యకర్తల పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ పోస్ట్ కాంగ్రెస్ పార్టీ వర్గాలలో ఆసక్తికర చర్చకు కారణంగా మారింది.

# నెల రోజుల ప్రోగ్రెస్ రిపోర్ట్, మంత్రుల ర్యాంకులు - పవన్ స్థానం..!

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం నెల రోజుల పాలన పూర్తయింది. భారీ మెజార్టీతో అంతకు మించిన అంచనాలతో పాలన మొదలైంది. మూడు పార్టీల నుంచి మంత్రులతో చంద్రబాబు టీం పాలన కొనసాగిస్తోంది.నెల రోజుల పాలన తరువాత ఏపీ మంత్రులు ఏ స్థాయిలో పని చేసారనే అంశం పైన మూడు పార్టీ ల్లోనూ లెక్కలు మొదలయ్యాయి. ఏ మంత్రికి ఏ స్థానం దక్కింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పని తీరుకు ఆయనకు దక్కిన ర్యాంకు ఏంటి.

**మంత్రుల పనితీరు :** ఏపీలో కొత్త ప్రభుత్వం పైన భారీ అంచనాలు ఉన్నాయి. మూడు పార్టీల నుంచి సీనియార్టీ - యువతకు ప్రాధాన్యత ఇస్తూ మంత్రివర్గ కూర్పు జరిగింది. తొలి నెలలో ప్రభుత్వ పని తీరు పైన విశ్లేషణలు మొదలయ్యాయి. మొత్తం 25 మందితో ఉన్న మంత్రివర్గంలో ఏ మంత్రి సమర్ధవంతంగా పని చేసారనే చర్చలు వినిపిస్తున్నాయి. గతంలోనూ చంద్రబాబు తన మంత్రివర్గంలోపని చేసే వారికి ర్యాంకులు ఇచ్చేవారు. అయితే, వ్యక్తిగతంగానే మంత్రులకు ఆ సమాచారం అందేది. ఇప్పుడు మంత్రుల పనితీరు వారి శాఖల పైన పట్టు..సమస్యల పరిష్కారం..పని తీరు..పార్టీ కి సమయం వంటి అంశాల ప్రాతిపదికన వారికి ర్యాంకులు కేటాయిస్తున్నారు.

**ఎవరికి ఏ స్థానం :** ఆ సారి మంత్రుల్లో తొలి స్థానం జనసేన కు చెందిన నాదెండ్ల మనోహర్ తొలి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. శాఖ పైన పట్టు, సమీక్షలు, క్షేత్ర స్థాయి సందర్శనలతో పాటుగా తన నియోజకవర్గ సమస్యల పైన మనోహర్ ఎక్కువగా సమయం కేటాయించారు. ఆ తరువాతి స్థానాల్లో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రి లోకేష్ ఉన్నారు. రామానాయుడు శాఖ పరమైన అంశాలతో పాటుగా ప్రతిపక్ష విమర్శలను తిప్పి కొట్టటం..నియోజకవర్గ సమస్యల పైన స్పందిస్తున్న తీరుకు



మార్కులు పడుతున్నాయి. ఇక..మంత్రి లోకేష్ నిత్యం ప్రజా దర్బార్ తో ప్రజలతో మమేకం అవుతున్నారు. వ్యక్తిగతంగా, పరోక్షంగా తన వద్దకు వచ్చిన తన శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.

**పవన్ పని తీరుపై :** హెూం మంత్రి అనిత సైతం తన శాఖతో పాటుగా ప్రజలతో కలిసేందుకు ప్రత్యేకంగా ఆసక్తి చూపుతున్నారు. అయితే, పవన్ పని తీరు పైన రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పవన్ ఈ నెల రోజుల కాలంలో తాను ఏరి కోరి ఎంపిక చేసుకున్న శాఖల పైన అవగాహన - పట్టు కోసమే ఎక్కువ సమయం కేటాయించారు. ఆర్దికంగా తన శాఖల్లో ఉన్న లోటుపాట్ల పైన అధ్యయనం చేస్తున్నారు. పాలనా పరంగా పవన్ తన శాఖల్లో చెప్పుకొనే స్థాయిలో నిర్ణయాలు లేవు. ప్రజాదర్బార్ ద్వారా సామన్యులను అందుబాటులో ఉంటున్నారు. పవన్ డిప్యూటీ సీఎంగా..ప్రభుత్వంలో భాగస్వామిగా కీలక నిర్ణయాల్లో రాజకీయంగా మద్దతుగా నిలుస్తున్నారు. సమన్వయం దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.


# రోడ్డుపై కనబడ్డ చెట్లెక్కే చేపలు.. చూసేందుకు ఎగబడ్డ జనాలు! ఎక్కడంటే..



పెంట్లవెల్లి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తగా వానలు విస్తారంగా కురుస్తున్నాయి. వానలకు పాములు, చేపలు, కప్పలు రోడ్డపై ప్రత్యక్షమవడం సాధారణమే.గతంలో పలుమార్లు చేపల వానలు కూడా కురిశాయి. అయితే తాజాగా కురిసిన వానలకు రోడ్డుపై రెండు వింత చేపలు కనిపించాయి. మామూలుగా చేపలు నీళ్లలో ఈదుతాయి. ఒడ్డునవేస్తే గిలగిల కొట్టుకుంటాయి. అయితే ఈ చేపలు ఈ రెండూ చేయలేదు. పాములు మాదిరి చక్కగా పాకుకుంటూ ఎంత దూరమైనా వెళ్తున్నాయి.. అంతేనా.. ఏకంగా చెట్లు కూడా ఎక్కేస్తాయట. ఈ విచిత్ర ఘటన మహబూబ్‌నగర్ జిల్లా పెంట్లవెల్లి మండలంలో చోటుచేసుకుంది.పెంట్లవెల్లి నుంచి మంచాలకట్ట వెళ్లే దారిలో ఈ చేపలు కనిపించాయి. ఈ చేపలను చూడటానికి ప్రజలు, రైతులు గుంపులుగా వచ్చారు. చేపలు పాకుతూకుంటూ రోడ్డుపై పోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. దీంతో ఈ విచిత్ర చేపలను చూసేందుకు స్థానికులు ఎగబడ్డారు. చేపల వింత ప్రవర్తన గురించి మత్స్యశాఖ ఏడీ లక్ష్మప్పను వివరణ కోరగా.. ఈ రకం చేప నదులు, చెరువులు, కుంటలు, వాగుల్లో జీవిస్తుందని తెలిపారు. ఈ చేపను గురక చేప (ఎక్కే చేప) అని అంటారని అన్నారు. దీని శాస్త్రీయ నామం అనబాస్ టెస్టుద్యూనియస్. సుమారు 25 సెంటీమీటర్ల వరకు పెరుగుతుందని తెలిపారు. ఈ విధమైన చేపల తలకు ఇరువైపులా ఉన్న మొప్ప కుహరంపై రంపం వంటి పళ్లు ఉంటాయి.వీటి ద్వారా నేలపై పాకుతూ వెళ్తాయి. మరో ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే.. ఇవి చెట్లను కూడా సులువుగా ఎక్కేస్తాయట. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో మత్స్యకారులు ఆహారపు చేపగా చెరువుల్లో ప్రత్యేకంగా వీటిని సాగు చేస్తుంటారని ఆయన పేర్కొన్నారు.

# సముద్రగర్భంలో రామసేతు నిజమే: ఇస్రో

హైదరాబాద్: భారత్, శ్రీలంకల మధ్య రామ సేతు వంతెనపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కీలక వ్యాఖ్యలు చేసింది. రామ సేతు కాల్పనికం కాదని.నిజమేనని స్పష్టం చేసింది. ఇస్రో శాస్త్రవేత్తలు అమెరికాకు చెందిన ఉపగ్రహం ఐస్యాట్-2 డేటాను వినియోగించి తమిళనాడులోని ఈ వంతెనకు సంబంధించిన మ్యాప్ను విడుదల చేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. భారత్, శ్రీలంక మధ్య ఉండే ఈ వంతెన పొడవు 29 కి.మీ.మేర ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. దీని ఎత్తు సముద్రగర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్లు నిర్ధారించినట్లు చెప్పారు. ఈ వంతెన తమిళనాడులోని రామేశ్వరం ద్వీపం ఆగ్నేయ దిక్కులోని ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తలైమన్నార్ వాయవ్య దిశ వరకు విస్తరించి ఉందని వివరించారు.



దీనిని సున్నపురాతితో నిర్మించినట్లు తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగిందని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇస్రో ప్రకటన ప్రస్తుతం చర్చనీయాంశమవుతోంది.

# జడ్చర్లలో డిసిఎం, ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ఢీ, దగ్ధమైన ధర్మవరం బస్సు, ప్రయాణికులకు గాయాలు



హైదరాబాద్ : ఆర్టీసీ బస్సు, డిసిఎం వాహనం ఢీకొన్న ఘటనలో అదుపు తప్పిన ఆర్టీసీ మంటల్లో చిక్కుకుని కాలి బూడిదైంది ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం జాతీయ రహదారి - 44పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీఎస్ ఆర్టీసీకి చెందిన బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ప్రమాదం జరిగింది. తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం బురెడ్డిపల్లి సమీపంలో ఆదివారం అర్ధరాత్రి 1.45 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆ సమయంలో ప్రమాణికులంతా నిద్రలో ఉన్నారు.హైదరాబాద్ నుంచి ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ లగ్జరీ బస్సు ఆదివారం రాత్రి 12 గంటలకు హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ నుంచి ప్రయాణికులతో ఏపీకి బయలు దేరింది.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం బురెడ్డిపల్లి మలుపు వద్దకు చేరుకోగానే డీసీఎం వాహనం యూటర్న్ తీసుకునేందుకు ఒక్కసారిగా మలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, డీసీఎం ఢీకొన్నాయి. దీంతో బస్సు అదుపు తప్పి రోడ్డు మార్జిన దాటి కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్ తో పాటు పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.మిగిలిన ప్రయాణికులు అద్దాలు పగలగొట్టుకుని బస్సు నుంచి బయట పడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని ప్రయాణికులే బయటకు తీసుకు వచ్చారు. ప్రమాద సమాచారం తెలియడంతో పోలీసు సిబ్బంది, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బస్సులో మంటలు చెలరేగి క్షణాల్లో తీవ్రమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసేలోపు బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం జరిగిన అరగంటలోపే బస్సు పూర్తిగా దగ్ధమైందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.108 సిబ్బంది క్షతగాత్రులను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులకు అప్రమత్తమై గాయపడిన వారిని బయటకు తీసి ఉండకపోతే అంతా అగ్నికి ఆహుతై పోయేవారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న వారిలో అనంతపురంకు చెందిన లక్ష్మీదేవి సంజీవ, మోహన్ (కూకట్‌పల్లి, హైదరాబాద్), మైథిలి (హైదరాబాద్), కార్తిక్ (నంద్యాల), దస్తగిరి (నంద్యాల), హీరాలాల్ (కోఠి, హైదరాబాద్), అర్చన (నాచారం, హైదరాబాద్), సునీల్ (అనంతపురం), గాయత్రి (అనంతపురం)తో పాటు మరికొందరు ప్రయాణికులు చికిత్స పొందుతున్నారు. ప్రమాదంలో 15 మందికి పైగా గాయపడ్డారు. అందరి పరిస్థితి నిలకడగానే ఉందని, ప్రాణాపాయం లేదని వైద్యులు స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సు రోడ్డు కిందకు దూసుకెళ్లిన చోట విద్యుత్తు తీగలు తాకడం వల్ల మంటలు చెలరేగి ఉంటాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# ట్రంప్‌పై కాల్పులు.. ఓవల్ ఆఫీసు నుంచి బైడెన్ అరుదైన ప్రసంగం

వాషింగ్టన్: యావత్ ప్రపంచాన్ని నివ్వెరపర్చిన అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల ఘటన నేపథ్యంలో ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఓవల్ ఆఫీసు నుంచి జాతినుద్దేశించి ప్రసంగించారు.ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వేదిక నుంచి ఆయన మాట్లాడడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

**బైడెన్ ఏం చెప్పారు?**

అమెరికాలో రాజకీయ హింస ముప్పు పెరుగుతోందని బైడెన్ హెచ్చరించారు. దీన్ని చల్లబర్చడానికి ఇదే సరైన సమయమని పిలుపునిచ్చారు. రాజకీయ ప్రయోజనాలు ఎంత ఉచ్ఛస్థితికైనా వెళ్లే అవకాశం ఉందని.. కానీ, హింసకు దారితీసే వరకు దిగజారొద్దని హితవు పలికారు. అమెరికాలో ఇలాంటి ఘటనలకు అసలు తావులేదని పునరుద్ఘాటించారు. ఈ తరహా ఘటనలు సాధారణంగా మారేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని చెప్పారు. బైడెన్ దాదాపు ఐదు నిమిషాల పాటు ప్రసంగించారు.మిల్వాకీలో సోమవారం రిపబ్లికన్ పార్టీ నేషనల్ కన్వెన్షన్ ప్రారంభం కానున్నట్లు బైడెన్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ట్రంప్ అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని ఆయన పార్టీ అధికారికంగా ఖరారు చేయనుంది. ఈ కార్యక్రమంలో తనపై, డెమోక్రాటిక్ పార్టీపై విమర్శలు ఉంటాయని తెలిపారు. దేశ భవిష్యత్తుపై వారి ప్రణాళికలేంటో కూడా వివరిస్తారన్నారు. మరోవైపు తాను కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు బైడెన్ తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయ వేడి రాజుకోవడం సహజమని గుర్తుచేశారు. కానీ, అది శృతిమించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మనం శత్రువులం కాదని.. సహెూదరులమని పేర్కొన్నారు. వాద- ప్రతివాదాలు, విమర్శలు సహజమని.. చివరకు మన విభేదాలను బ్యాలెట్ బాక్సుల ద్వారా తేల్చుకుంటామని



వివరించారు. "అమెరికా ప్రజాస్వామ్యంలో అర్థవంతమైన చర్చలు చిత్తశుద్ధితో జరుగుతాయి. చట్టాలకు గౌరవం దక్కుతుంది. మర్యాద, నిజాయతీ.. ఇవన్నీ కేవలం భావాలు కావు. ఇక్కడ వాస్తవరూపంలో దర్శనమిస్తాయి" అని బైడెన్ వ్యాఖ్యానించారు.ఇలాంటి కష్టసమయంలో యావత్ దేశం ఏకతాటిపై ఉండాల్సిన అవసరం ఉందని బైడెన్ పిలుపునిచ్చారు. ఈ ఘటనపై వేగంగా, సమగ్ర దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చారు. కాల్పులకు తెగబడిన దుండగుడి లక్ష్యం, అతడి గుర్తింపునకు సంబంధించి ప్రజలు తొందరపడి ఎలాంటి అంచనాలకు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

**ఓవల్ ఆఫీసే ఎందుకు?**

బైడెన్ ప్రసంగించాల్సిన వేదికను చాలా జాగ్రత్తగా ఎంచుకుంటారు. అత్యంత ప్రాధాన్యంతో కూడుకొన్న ప్రసంగాలకు మాత్రమే ఓవల్ ఆఫీసును వేదికగా చేసుకుంటుంటారు. ట్రంప్‌పై కాల్పులు, అంతర్గత ఉగ్రవాదంగా పరిగణిస్తూ ఎఫ్‌బీఐ దర్యాప్తు వంటి పరిణామాల నేపథ్యంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించడానికి అదే సరైన వేదిక అని శ్వేతసౌధం భావించింది.

# రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పిన కేంద్ర ప్రభుత్వం



అమరావతి : సార్వత్రిక ఎన్నికల్లో బొటా బొటి మెజారిటీయే రావడం, మిత్రపక్షాల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతోపాటు తాజాగా వెల్లడైన అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాల్లో ఇండియా కూటమి జోరుమీద ఉండటంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, హోం మంత్రి అమిత్ షా ఆలోచనలో పడ్డారు.ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ సంస్థలను విక్రయించడంమీద దృష్టిసారించగా ఇప్పుడు మాత్రం ప్రయివేటీకరించకుండా వాటికి కాయకల్ప చికిత్స చేద్దామని భావిస్తున్నారు. అలాగే భారతీయ రైల్వేలో టికెట్లపై సీనియర్ సిటిజన్లకు వర్తించే రాయితీని కరోనా సమయంలో రద్దు చేశారు. రాబోయే బడ్జెట్ లో దాన్ని పునరుద్ధరించే అవకాశం కనపడుతోంది.కరోనా ముందు వరకు 58 సంవత్సరాలు దాటిని మహిళకు, 60 సంవత్సరాలు దాటిన పురుషులకు ప్రయాణ టికెట్లలో 50 శాతం, 40 శాతం చొప్పున రాయితీ ఇచ్చేవారు. రాయితీని తొలగించడంవల్ల సీనియర్ సిటిజన్లు ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల మెప్పు పొందాలని భావిస్తున్న మోడీ ప్రభుత్వం వీటిని పునరుద్ధరించబోతోంది. ఈనెల 23వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతున్నారు. వాస్తవానికి ఉచితాలు ఇవ్వడం, రాయితీలు ఇవ్వడంలాంటివి ఆమెకు ఇష్టం ఉండదు.దాదాపుగా అన్ని రైళ్లల్లో సీనియర్ సిటిజన్లకు రాయితీ ఇచ్చేవారు. వీటిని తొలగించిన తర్వాత రైల్వేకు రూ.2242 కోట్ల ఆదాయం వచ్చింది. ప్రజల అవసరాలు తీర్చడానికి, వారికి భారం కాకుండా ఉండేందుకు రాయితీలు వర్తింపచేస్తూ పాలన కొనసాగించాల్సిన కేంద్ర ప్రభుత్వం వ్యాపార ధోరణితో వాటిని ఎత్తేసి ముక్కుపిండి వారినుంచి డబ్బులు వసూలు చేస్తోంది. దీనిపై ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడంలేదు. ఎన్నికల్లో మెజారిటీ రాకపోవడం, ఉప ఎన్నికల్లో ఓడిపోవడంలాంటివన్నీ చూసి కేంద్ర పెద్దల మనసు మారింది. అవసరం రీత్యా వీరికి మనసు మారిందేకానీ నిజంగా సీనియర్ సిటిజన్లకు రాయితీ ఇవ్వాలనే మంచి ఉద్దేశం మాత్రం లేదని ఇండియా కూటమి నాయకులు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం భారతీయ రైల్వే.. రకరకాల కేటగిరీల్లో ప్రయాణికులకు రాయితీలు, తగ్గింపులూ ఇస్తోంది. వీరిలో దివ్యాంగులు, 11 రకాల కేటగిరీల పేషెంట్లు, 8 రకాల కేటగిరీల విద్యార్థులూ ఉన్నారు. ఇంతమందికి ఇస్తున్నప్పుడు మాకు కూడా ఇవ్వొచ్చుగా అని సీనియర్ సిటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవే స్వయంగా చెప్పారు. అందువల్ల ఈ బడ్జెట్‌పై సీనియర్ సిటిజన్లు దృష్టి పెడుతున్నారు. గుడ్ న్యూస్ వస్తే పండగే

# వాళ్లకు నేనేంటో చూపిస్తా: సాయిరెడ్డి



అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు.విశాఖపట్నంలో ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన.. పార్టీ సీనియర్ నేత జూపూడి ప్రభాకర్‌తో కలిసి మాట్లాడారు. తనపై ఓ వర్గానికి చెందిన మీడియాలో వస్తోన్న వరుస కథనాలపై నిప్పులు చెరిగారు. ఉద్దేశపూరకంగానే వాటిని వండివార్చుతున్నారంటూ మండిపడ్డారు.అసత్య వార్తలను రాసి, తన వ్యక్తిగత పరువుకు భంగం వాటిల్లేలా వ్యవహరించిన వాళ్లపై ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోనని తేల్చి చెప్పారు. ఎన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలో.. అన్ని రకాలుగా తన నిర్ణయాలు ఉండబోతోన్నాయని అన్నారు. ఈ విషయంలో సొంత పార్టీ వాళ్లయినా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.తనపై అసత్యాలను రాసి, ఏ మాత్రం ఆధారాలు లేని వార్తలను ప్రసారం చేసిన మూడు తెలుగు న్యూస్ ఛానళ్ల పేర్లను వెల్లడించారాయన. అందరూ కలిసి కుట్ర పన్ని వ్యక్తిత్వ హననానికి దిగారని ధ్వజమెత్తారు. చట్టపరంగా వాళ్లపై చర్యలు తీసుకుంటానని అన్నారు. విజయసాయిరెడ్డి ప్రతిపక్షంలో ఉన్నాడని, ఏం చేస్తాడని తేలిగ్గా తీసుకోవచ్చని, ఒక్కసారి పట్టుబట్టితే వెనక్కి తగ్గనని చెప్పారు.ఒక ఎంపీగా తనకు చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి ఎలాంటి వసతులు ఉన్నాయో.. వాటన్నింటినీ ఉపయోగించి, తప్పుడు వార్తలు రాసిన వాళ్లకు బుద్ధి చెబుతానని సాయిరెడ్డి స్పష్టం చేశారు. ఆ చర్యలు ఎలా ఉంటాయనేది చెప్పి మరీ చేస్తానని, మీడియాకు వెన్నుపోటు పొడిచే ఉద్దేశం లేదని అన్నారు.వాళ్లకు వ్యతిరేకంగారాజ్యసభలో ప్రివిలేజ్ మోషన్ సైతం ప్రవేశపెడతానని, ఎడిటర్స్ గిల్డ్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు చేస్తానని సాయిరెడ్డి చెప్పారు. జాతీయ మహిళా కమిషన్, జాతీయ గిరిజన కమిషన్, మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేస్తానని వివరించారు.తెలుగుదేశం పార్టీకి బాకా ఊదే మీడియాకు వ్యతిరేకంగా త్వరలోనే ఓ ఛానల్‌ను స్టార్ట్ చేస్తానని సాయిరెడ్డి అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే ఆలస్యం చేశానని వ్యాఖ్యానించారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ ప్రాపకం కోసం కాకుండా తటస్థంగా ఉండేలా తన ఛానల్ ఉంటుందని వివరించారు.తెలుగుదేశం పార్టీకి చెందిన ఓ గుండా తనను కించపరిచేలా మాట్లాడాడని, ఇంటికి వస్తే పారిపోయానంటూ ప్రచారం చేసుకుంటోన్నాడని సాయిరెడ్డి చెప్పారు. ఆ గుండాకు తాను ఒకటే చెబుతున్నానని, టైం, ప్లేస్ చెబితే తానే అక్కడికే వస్తా, ఎవరి దమ్ము ఎంతో తేల్చుకుందాం అంటూ సవాల్ విసిరారు.

# సోమాలియాలో బాంబు పేలుడు.. ఐదుగురు మృతి, 20 మందికి గాయాలు



న్యూఢిల్లీ : సోమాలియా రాజధాని మొగదిషులోని ఓ కేఫ్‌లో జరిగిన భారీ పేలుడులో ఐదుగురు మృతి చెందగా, మరో 20 మంది గాయపడ్డారు. యూరో 2024 టోర్నీ ఫైనల్‌ను కొందరు వీక్షిస్తున్నప్పుడు ఈ ఘటన జరిగింది.సోమాలియా రాజధాని మొగదిషులోని ఓ కేఫ్‌లో ఆదివారం జరిగిన బాంబు పేలుడులో ఐదుగురు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సోమాలీ పోలీసు ప్రతినిధి మేజర్ అబ్దిఫితా అడెన్ హస్సా మాట్లాడుతూ.. కొంతమంది కేఫ్ లోపల స్క్రీన్‌పై స్పెయిన్, ఇంగ్లండ్ మధ్య జరిగిన యూరోపియన్ ఫుట్‌బాల్ ఫైనల్‌ను చూస్తుండగా పేలుడు పదార్థాలతో నిండిన కారుతో దాడి చేశారు. ఈ దాడిలో కనీసం 20 మంది గాయపడ్డారని ఆయన విలేకరులతో అన్నారు.

**తొక్కిసలాటలో పలువురు గాయపడ్డారు**

కేఫ్ ప్రహారీ గోడను దూకేందుకు ప్రయత్నించిన కొంతమంది గాయపడ్డారని, మరికొందరు తొక్కిసలాటలో గాయపడ్డారని ప్రత్యక్ష సాక్షి ఇస్మాయిల్ అదాన్ తెలిపారు. పేలుడు జరిగిన సమయంలో చాలా మంది బాధితులు రోడ్డుపైనే ఉన్నారని తెలిపారు. ఈ దాడికి బాధ్యులెవరో వెంటనే తెలియరాలేదు.

**సోమాలియా ప్రభుత్వానికి వ్యతిరేకత**

ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూప్ అల్-షబాబ్ దాడులు మొగదిషులో, సోమాలియాలోని ఇతర ప్రాంతాలలో తరచుగా జరుగుతుంటాయి. ఈ సమూహం సోమాలియా ఫెడరల్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తుంది. ఇది అధికారంలో కొనసాగడానికి విదేశీ దళాల మద్దతుపై ఆధారపడుతుంది. అయితే మొగదిషు ఇటీవలి నెలల్లో చాలా ప్రశాంతంగా ఉంది.

**తీవ్రవాదులపై యుద్ధ ప్రకటన**

అల్-ఖైదా అత్యంత ఘోరమైన అనుబంధ సంస్థల్లో ఒకటిగా అమెరికా అభివర్ణించిన తీవ్రవాద గ్రూపుపై సోమాలియా ప్రభుత్వం దాడి చేస్తోంది. సోమాలియా అధ్యక్షుడు హసన్ షేక్ మొహముద్ మిలిటెంట్లపై యుద్ధం ప్రకటించారు, వారు మధ్య, దక్షిణ సోమాలియాలోని పెద్ద భాగాలను నియంత్రించారు. ఇటీవలి సంవత్సరాలలో అనేక అమెరికా వైమానిక దాడులకు లక్ష్యంగా ఉన్నారు.

# యాదగిరిగుట్టలో ప్రారంభమైన గిరిప్రదక్షిణ వన మహోత్సవం..



హైదరాబాద్ : తెలంగాణ కొలువుదీరిన యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రానికి ప్రతినెలా గిరిప్రదక్షిణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. గత నెలలో చేపట్టిన గిరిప్రదక్షిణలో అనూహ్యంగా 10 వేల మంది భక్తులు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సోమవారం జరిగిన ప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్ల మేర కొనసాగే ఈ గిరి ప్రదక్షిణ ఉదయం 6.05 గంటలకు వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ప్రభుత్వ విప్ బీర్లా ఐలయ్య పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ సందర్భంగా వ్రత మండపం, సంస్కృత పాఠశాల, అన్నదాన సత్రం, గిరిప్రదక్షిణ రహదారికి ఇరువైపులా, మల్లాపురంలోని గోశాల తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.రెండు వేల మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇక ఆదివారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులతో యాదగిరికొండ కిక్కిరిసిపోయింది. ఆషాఢ మాసం అయినప్పటికీ వారాంతపు సెలవులు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వాహనాల్లో యాదగిరికొండకు చేరుకుని ఇష్టదైవాలను దర్శించుకున్నారు. సుమారు 30 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు రావడంతో ప్రత్యేక, ధర్మదర్శనం క్యూలైన్లలో ఉదయం నుంచి రాత్రి వరకు రద్దీ కొనసాగింది.

# ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీంలో విచారణ.. ప్రభుత్వానికి కీలక ఆదేశాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది.. అక్రమ ఇసుక తవ్వకాలపై జస్టిస్ అభయ్ ఒకా ధర్మాసనం ముందు విచారణ చేశారు.అక్రమ ఇసుక తవ్వకాలపై సమగ్ర నివేదిక ఇచ్చేందుకు కొంత సమయం కావాలని సుప్రీంకోర్టును కోరారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపు న్యాయవాది.. అయితే, ఆగస్టు 2వ తేదీ నాటికి ఏపీలో అక్రమ మైనింగ్ వివరాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది సుప్రీంకోర్టు.. మరోవైపు.. ఇప్పటికే ఏడు జిల్లాల్లో తనిఖీలు పూర్తి చేశామని వెల్లడించారు కేంద్ర పర్యావరణ శాఖ తరపు న్యాయవాది.. మరో ఆరు జిల్లాల్లో తనిఖీకి ఆరు వారాల సమయం కావాలని సుప్రీంకోర్టును కోరింది కేంద్ర ప్రభుత్వం. కాగా, ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని గతంలో సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం విదితమే.. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయం విదితమే..

# కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితిపై తీహార్ జైలు అధికారులు క్లారిటీ..?



న్యూఢిల్లీ : లిక్కర్ స్కామ్ కుంభకోణంలోని మనీలాండరింగ్ కేసులో తిహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బరువు తగ్గాడన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపణలపై తీహార్ జైలు అధికారులు రియాక్ట్ అయ్యారు.ఈ మేరకు కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితిపై కేంద్ర హోం శాఖ, ఢిల్లీ ప్రభుత్వానికి ఇవాళ జైలు అధికారులు లేఖ రాశారు. కేజ్రీవాల్ జైలులో 8.5 కిలోల బరువు తగ్గలేదు.. కేవలం రెండు కిలోల బరువు మాత్రమే తగ్గారు అని పేర్కొన్నారు. ఏప్రిల్ 1వ తేదీన తొలిసారిగా తీహార్ జైలుకు వచ్చినప్పుడు కేజ్రీవాల్ బరువు 65 కిలోలు ఉండగా.. ఎన్నికల ప్రచారం పూర్తి చేసి జూన్ 2న తిరిగి తీహార్ జైలుకు వచ్చినపుడు ఆయన బరువు 63.5 కేజీలు ఉన్నారని తీహార్ జైలు అధికారులు లేఖలో వెల్లడించారు.కాగా, జులై 14వ తేదీన అరవింద్ కేజ్రీవాల్ బరువు 61.5 కేజీలు ఉన్నారని పేర్కొన్నారు. రెండు కిలోల బరువు మాత్రమే కేజ్రీవాల్ తగ్గిపోయారని తీహార్ జైలు అధికారులు చెప్పారు. ఉద్దేశపూర్వకంగానే స్పష్టమైన కారణాలతో కేజ్రీవాల్ బరువు తగ్గిపోయారు.. కేజ్రీవాల్ ఇంటి భోజనాన్ని తీసుకోవడం లేదు.. ఎయిమ్స్ మెడికల్ బోర్డు నిరంతరం సీఎం కేజ్రీవాల్‌ను పర్యవేక్షిస్తోందని జైలు అధికారులు చెప్పారు. కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ మెడికల్ బోర్డు అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారని వారు వెల్లడించారు. ప్రజలను గందరగోళపరిచేందుకు వారిని తప్పుదోవ పట్టించడానికి ఆప్ పార్టీ అసత్య ప్రచారం చేస్తుందని జైలు అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. బస్సును ఢీకొట్టిన లారీ.. మద్యం మత్తులో వస్తూ..



అమరావతి : ఏపీలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.. బస్సు-లారీ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా.. 20మందికి తీవ్రంగా గాయాలయ్యాయి.. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటన అన్నమయ్య జిల్లా నందలూరు సమీపంలో కడప చెన్నై ప్రధాన రహదారి పై మూతపడిన ఆల్విన్ కర్మాగారం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద జరిగింది. తిరుపతి నుంచి జమ్మలమడుగుకి వెళుతున్న ఆర్టీసీ బస్సు, కడప వైపు నుంచి వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ దుర్ఘటనలో బస్సు కండక్టర్ రాముడు (40) అక్కడికక్కడే మృతి చెందగా, 20 మందికి గాయాలయ్యాయి. ఇందులో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని108 వాహనంలో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వారిని కడప, తిరుపతి ఆసుపత్రులకు రెఫెర్ చేశారు. లారీ డ్రైవర్ మద్యం తాగడంతో పాటు, అధిక లోడుతో లారీ నడపడం ఈ ప్రమాదానికి కారణంగా పోలీసులు ప్రాథమిక విచారణలో తేల్చారు.విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ అధ్యక్షుడు యల్లటూరు శ్రీనివాసరాజు క్షతగాత్రులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూసారు. సొంత నిధులతో అంబులెన్స్ ఏర్పాటు చేసి క్షతగాత్రులను వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రధాని మోదీ హామీ నెరవేరింది.. జగన్నాథుడి రత్న భాండాగారం లెక్కింపుపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్



అమరావతి : ప్రపంచమంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పూరీ జగన్నాథుడి రత్న భాండాగారం తెరుచుకుంది. ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ఆదివారం మధ్యాహ్నం 1.28 గంటలకు రహస్య గది తలుపులు తీశారు. 46 ఏళ్ల కిందట.. 1978 లో చివరిసారిగా ఈ రహస్య గదిని తెరవగా.. మళ్లీ ఇప్పుడు సంపద లెక్కింపును చేపట్టారు. పూరీ క్షేత్రంలో జగన్నాథునికి నిత్యం 119 మూలికా సేవలు జరుగుతాయి. ఈ సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా రత్న భాండాగారాన్ని తెరిచారు. ఇక రత్న భాండాగారంలోని ఆభరణాల లెక్కింపు ప్రక్రియ మొత్తం డిజిటలైజేషన్ చేస్తున్నారు. భండాగారం లోని మూడో గది తలుపులు తెర్చుకోకపోవడంతో కట్టర్‌తో తెరిచారు. గది లోపలికి వెళ్లకుండా కొత్త తాళం వేశారు. రత్నభాండాగారంలో లెక్కింపు నిలిపివేశారు. చీకటి పడడంతో లెక్కింపును ఆపేశారు. చెక్క పెట్టల లోని ఆభరణాలను ఇంకా లెక్కించలేదు. సోమవారం మరోసారి కమిటీ సమావేశమైన తరువాత లెక్కింపు ఎప్పుడు చేపట్టాలన్న విషయంపై నిర్ణయం తీసుకుంటారు. ఆలయ సంపదను కొత్త చెక్కపెట్టెల్లో చేర్చిన తరువాత వేరే ప్రాంతానికి తరలిస్తారు. అక్కడ జగన్నాథుడి ఆలయ సంపదను లెక్కిస్తారు. అయితే.. ఆదివారం సాయంత్రం చీకటి పడటంతో రత్నభాండాగారంలో లెక్కింపును నిలిపివేశారు.

**హామీ నెరవేరింది.. ధర్మేంద్ర ప్రధాన్**

పూరీ జగన్నాథుడి రత్న భాండాగారం లెక్కింపుపై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక ట్వీట్ చేశారు. మహాప్రభు జగన్నాథ్ ఒడియా గుర్తింపు.. ఆత్మగౌరవం, సనాతన్ సంస్కృతి .. హిందూ విశ్వాసానికి అతిపెద్ద చిహ్నం.. 46 ఏళ్ల తర్వాత మహాప్రభు జగన్నాథుని రత్నాల బంఢాగారాన్ని తెరవడంతో ఒడిశా ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన హామీ.. కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం వాగ్దానం నెరవేరింది. మహాప్రభు రత్నాల భాండాగారం భద్రత, ఆభరణాల గురించి పారదర్శక సమాచారం దశాబ్దాలుగా ప్రజలకు చెప్పడం అనేది పెండింగ్‌లో ఉంది. 4.5 కోట్ల ఒడియా ప్రజల గుర్తింపు.. హిందూ విశ్వాసాన్ని గౌరవిస్తూ పూర్తి పారదర్శకతతో రత్నాల భాండాగారం తెరిచినందుకు శ్రీ మందిర్ పరిపాలన, ఒడిశా డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.. అంటూ ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.

**పూరీలో ప్రస్తుతం జగన్నాథ రథయాత్ర**

పూరీలో ప్రస్తుతం జగన్నాథ రథయాత్ర కొనసాగుతోంది. ఈ నెల 19 వ తేదీ వరకు జగన్నాథ, బలభద్ర, సుభద్రలు ఆలయం బయట ఉండనున్నారు. దేవుడు లేని సమయంలో అధికారులు ఆ రహస్య గదిని తెరిచి లెక్కింపు చేపట్టారు. అయితే వాటిని లెక్కించేందుకు ఎన్ని రోజులు పడుతుంది అనేది మాత్రం ప్రస్తుతానికి ఎలాంటి స్పష్టత లేదు. ఇక ఆ రత్న భాండాగారం.. లోపల విషసర్పాలు ఉంటాయన్న వార్తలతో అప్రమత్తమైన అధికారులు.. స్నేక్ హెల్ప్‌లైన్ నిపుణులు, అత్యవసర వైద్యానికి డాక్టర్లను కూడా అందులోకి పంపించారు.

**16మంది సభ్యుల బృందం**

ఒడిషా ప్రభుత్వం నియమించిన 16మంది సభ్యుల బృందం రహస్య గదిలోకి వెళ్లి లెక్కింపు ప్రక్రియను ఆరంభించింది. అధికారంలోకి వస్తే పూరీ భాండాగారాన్ని తెరిపిస్తామని హామీ ఇచ్చింది బీజేపీ. ఇందుకోసం జస్టిస్ విశ్వనాథ్ నేతృత్వంలో కమిటీని కూడా నియమించింది. ఆ కమిటీ సిఫార్సుల మేరకు ఇప్పుడు రహస్య గదిని తెరిచింది.రహస్య గదిలోకి వెళ్లేవాళ్లంతా వారం రోజులుగా శాకాహారం మాత్రమే భుజిస్తూ నియమ నిష్టలు పాటించారు. వీళ్లంతా సంప్రదాయ వస్త్రధారణతో ఆలయంలోకి ప్రవేశించారు. మొదట జగన్నాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తర్వాత రహస్య గదిలోకి వెళ్లారు. లోపలికి వెళ్లాక స్వర్ణకారులు, శాస్త్రవేత్తల పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టారు. ఈ ప్రక్రియను మొత్తం వీడియోగ్రఫీ చేస్తున్నారు.రత్నభాండాగారంలోని ఆభరణాల విలువ లక్ష కోట్ల రూపాయలు ఉంటుందని అంచనాపూరీ రత్నభాండాగారంలోని ఆభరణాల విలువ లక్ష కోట్ల రూపాయలు ఉంటుందని అంటున్నారు పురాతన ఆభరణాలు అయ్యినందువల్లే వీటికి అంత విలువ ఎక్కువని తెలుస్తోంది. ఇక, చివరిసారిగా 1978లో ఆడిట్ జరిగింది. ఈ లెక్క ప్రకారం 128 కిలోల బరువైన 454 బంగారు ఆభరణాలు 221 కిలోలకు పైగా వెండి వస్తువులు ఉన్నట్లు తేల్చారు. ఈ ఆభరణాలన్నీ విలువైన రాళ్లు పొదిగి ఉన్నట్టు నివేదికలో ప్రస్తావించారు. ఆ తర్వాత 1982, 1985లో రహస్య గదులను తెరిచినా ఆభరణాల ఆడిట్ మాత్రం చేయలేకపోయారు.కేరళ అనంత పద్మనాభస్వామి నేలమాళిగల్లో ఉన్నదానికంటే ఎక్కువ నిధి ఇక్కడ ఉందనేది అంచనా.

# View from the margins: After CAA rules, Mumbai Muslims rush to get their identity documents in order

Voting is often the only chance that many of India's marginalised groups get to express themselves. As national elections approach, Scroll's reporters fanned out across the country to talk to groups with little socio-political power as part of a series called the View from the Margins.The aim: try to understand how the powerless and the voiceless have fared under a decade of the Modi government.It was nearly 11 pm when Sajeed Sheikh walked into the community centre he runs in the suburb of Jogeshwari in northwestern Mumbai, but the room was bustling with activity. Sheikh, with the help of volunteers, began arranging for foodgrain to be distributed among poor families in the neighbourhood during Ramzan, a month of prayer, charity and fasting. Instructions about the logistics flew thick and fast, but so did anxious questions - about the Citizenship Amendment Act, the contentious law that had been implemented just two days earlier.Queries ranged from the practical to the conceptual. Will all of India be made to apply for inclusion in the National Register of Citizens? What documents could be needed for it? Was the Citizenship Amendment Act in keeping with India's commitment to secularism?With the Lok Sabha elections around the corner, and given the distinct possibility that the Bharatiya Janata Party may return to power, the volunteers in Jogeshwari are not the only ones who fear that the Act, in conjunction with a nationwide National Register of Citizens, could be used to harass and disenfranchise Muslims. There are many.The National Register of Citizens is meant to be a record of all bona fide Indian citizens, which could be used to identify and deport undocumented immigrants. The Citizenship Amendment Act provides a fast track to naturalisation to refugees from six religious communities - except Muslims - who fled Bangladesh, Afghanistan or Pakistan.When the National Register of Citizens was updated in Assam a few years ago, it had unleashed a Kafkaesque nightmare. Around 3.2 crore people had to provide identity documents to prove that their roots were firmly in the state. Over19 lakh peoplewho ostensibly could not do so were left out of the register. Many of them struggled to find jobs. Hundreds were packed off to detention camps after being declared foreigners.It is possible that the nightmare may be repeated across India. In the past, Union Home Minister Amit Shah has explicitly linked the Citizenship Amendment Act with the National Register of Citizens and laid out the design behind the two. "First the CAB [Citizenship Amendment Bill] will come," he pronounced. "All refugees will get citizenship. Then [the] NRC [National Register of Citizens] will come. This is why refugees should not worry, but infiltrators should. Understand the chronology."Document correctionGiven this backdrop, Sheikh - a real estate agent by profession - has for the last six months been helping people from his neighborhood ensure that their identity documents are free from discrepancies. "If the government implements a nationwide National Register of Citizens exercise, it is the poor who will suffer the most," he said. "We want to be prepared for any eventuality." Sheikh's volunteer group, the Modern Youth Association, has partnered with several local mosques to spread the word about the assistance it is offering. He says he plans to next set up a centre where people can get help."I needed to get the spelling of my name corrected on my Aadhaar and PAN [Permanent Account Number] cards," said Qureshi, a Jogeshwari resident who wanted to be identified only by her last name. "Earlier this month, I contacted Sajeed. He guided me on collecting supporting documents, and then got the changes done online."An hour away from Jogeshwari, in the Nagpada area of South Mumbai, lawyer Nadeem Siddiqui is providing neighbours the same assistance as Sheikh: rectifying identity documents before the possible implementation of a nationwide National Register of Citizens."People may not actually be forced out of the country [through the National Register of Citizens], but they may still face harassment in the form of them being made to run around for documents," Siddiqui said. Getting rid of errors in official paperwork is a way to avoid such a scenario."

### Anti-CAA protests

For Sheikh, the Citizenship Amendment Act is part of a larger design to disempower Indian Muslims. "The government's intention is to marginalise Muslims by whichever means possible, whether by implementing the National Register of Citizens or by arresting them in false cases," he said.Many human rights organisations feel the same way as Sheikh. In the past 10 years, since the Bharatiya Janata Party came to power in Delhi, they say, Muslims have been singled out for persecution. Under Narendra Modi, the community has faced mob violence, discriminatory laws, vilification on the streets, demonisation on TV screens, and trumped-up cases.The Citizenship Amendment Act, if combined with the National Register of Citizens, may be the final straw.The Union government pushed the Citizenship Amendment Act through the Parliament in 2019, facilitating naturalisation of Hindus, Buddhists, Sikhs, Parsis, Christians and Jains who escaped to India from religious persecution in Afghanistan, Bangladesh and Pakistan before December 31, 2014. The law met with nationwide pushback, with critics calling it a dilution of the nation's secular identity - never before had there been a religious test for citizenship in the history of independent India.Protests erupted everywhere. In 2019 and 2020, Sheikh and many from his neighbourhood had participated in those protests. They agitated in Jogeshwari, at the August Kranti Maidan in Tardeo, and for one night even went toShaheen Baghin Delhi, where hundreds of Muslim women were holding a sit-in protest. "Normally, protests erupt in a spurt of anger and then dissipate," he said. "The police know that. But women are not so easily swayed by emotion. In Shaheen Bagh, women led protests with hosh [awareness] rather than josh [passion]."Whiplashed by the pushback, the Union government argued that the Citizenship Amendment Act does not discriminate against Muslims - it is instead a helping hand for the persecuted minorities in Pakistan, Afghanistan and Bangladesh. But that does not explain why the Muslim communities persecuted in these countries - the Ahmadiyyas in Pakistan and the Hazaras in Afghanistan - have been left out. Or why the law does not include Myanmar and Sri Lanka, where the Rohingyas and Tamils respectively face persecution.Despite the criticisms, on March 11 of this year, the Union government went ahead with the law, notifying the Citizenship Amendment Rules, 2024, which would enable the law's implementation."If persecuted Hindus want to come to India, they are welcome," Sheikh said. "All that Muslims are saying is, don't snatch our homes in the process. If you try to do that, we will certainly raise our voices."

### Battling prejudice

Sheikh accused the Bharatiya Janata Party-led government in Delhi of sowing distrust and fear in people's minds. "The new generation has not seen the kind of destruction that riots cause, and so, they don't understand right from wrong," he said. "They hold all kinds of hateful views about Muslims."Sheikh's job as a real estate agent gives him a vivid view of the deepening prejudices against his community. "My work involves finding properties for people in areas such as Andheri and Lokhandwala," he said. "Many times, clients discuss all the details of a property with me on the phone. But as soon as they learn I am Muslim, their approach towards me changes and they cut me off completely."With the 2024 Lok Sabha elections approaching, 52-year-old Sheikh has a word of advice for the Bharatiya Janata Party. "I want to say to the government: if you want to make this country a sone ki chidiya - a beacon of prosperity - Muslims will stand shoulder-to-shoulder with you. But instead, you are doubting our loyalty." He added: "Muslims have given sacrifices for this country against the British colonial rule, just as Hindus have. But today, our sacrifices are being disregarded, and we are facing hostility and discrimination."Sheikh added: "If the government's intentions on the National Register

# WORLD YOUTH SKILL DAY WAS CELEBRATED SUCCESSFULLY




Royal Journalism ( Bapatla ) July 15 : World Youth Skills Day was organized at Bapatla Engineering College under the auspices of NSS Units and Institutions Innovation Council. On this occasion, College Principal Dr. Sheikh Nazir said that every year on July 15, World Youth Skills Day is celebrated worldwide and technical vocational education and training institutes, public and private sectors are celebrating this day as an opportunity to know the importance of equipping youth with skills for employment and entrepreneurship. This year%µ%s theme was the key role that youth play in building peace and resolving conflict. IIC Convener of the College Dr. CH. Lakshmi Srinivas said that the need of start-up companies and the required skills, the schemes offered by the state and central governments and the training were given to the students in detail. College Dean Student Affairs Professor D. Niranjan Babu said that developing the skills required for employment generation will help the youth to become more competitive in the job market, increase their chances of getting meaningful employment and help them achieve success. A skilled and educated youth population will contribute to economic innovation, productivity and development, he said. IIC Members Lenin Babu, Ganapathy Prasad and NSS Officers K Rajendra, Y Sruthi, faculty and students participated in this program and celebrated it.



# Brokerage Call: 2 Adani Group Stocks To Buy Next Week For Potential Upside of Up To 50%

The two Adani Group companies that have got buy calls from top Indian brokerages are Adani Green Energy and ACC Ltd. While ICICI Direct Research has set a target price of Rs 3225 for ACC in 12 months, Ventura Securities has set a target price of Rs 2,830 for Adani Green Energy in 24 months.

Adani Green Energy Share Price Target"Post Hindenburg controversy, Adani Green Energy Limited (AGEL) experienced a significant decline of approximately 77% in its stock price. However, the stock has since rebounded strongly, gaining 288% and reaching a CMP of INR 1,890 per share. Taking advantage of the steep decline, marquee investors like GQG and IHC have shown confidence in the company by increasing their stakes. Promoters are reinforcing their commitment by injecting INR 9,350 crore through the issuance of warrants, with INR 2,338 crore already infused at INR 1,481 per share," said Ventura Securities in a report on 4th April. "Moreover, TotalEnergies has strengthened its strategic partnership with AGEL by investing USD 300 million in an AGEL subsidiary, acquiring a 50% stake in the projects. Our discussions with management indicate the company's core growth plans remain largely intact, although there may have been some minor delays. AGEL's strength lies in its robust business model, characterized by long-term PPAs with a 25-year fixed term. These agreements ensure a predictable cash flow stream, mitigating




external factors," the brokerage further added."With 2,848 MW of renewable capacity being added in FY24, the total operational renewable generation capacity has increased to 10,934 MW (largest in India). Looking ahead, AGEL's ambitious plans to further scale up its capacity to 20 GW by FY26 and an even more substantial 45 GW (out of which Khavda will contribute 30GW) by 2030 demonstrate their confidence in capturing a significant share of the renewable energy market. This signifies a projected CAGR of 28% in AGEL's capacity expansion over FY23-FY30," Ventura Securities in a note."We expect revenues to grow at a CAGR of 26.5% INR 1,9950 cr, EBITDA is expected to grow at CAGR 38.9% to INR 1, 8358 cr with 92% margins (+2870 bps) by FY27, while net earnings are expected to grow from INR to INR 4,262 cr (CAGR of 44.8%) with 17.8% margins (+610bps). We initiate coverage on AGEL with a BUY for a price target of 2830(69.9x FY27 P/E) representing an upside of 49.7% from the CMP of INR 1890 over the next 24 months. While the current valuations may seem demanding, the high growth earnings trajectory should ensure that the valuations sustain. Key risks to our thesis:- Sharp slowdown in the global economy," the brokerage stated.

ACC Share Price Target

"As of Dec-2023, company's cement capacity stands at 38.6 mtpa after the recent expansion at Amethi (1 mtpa cement grinding) and acquisition of balance 55% (1.54 mtpa) in Asian Concretes. Further, with expansion of 4 mtpa (1.6 mtpa at Sindri, Jharkhand, 2.4 mtpa at Salai Banwa, UP), company's capacity to reach 42.6 mtpa by FY26E. We believe that, company's volumes to grow at ~10% CAGR over FY23-26E to 40.8 mtpa by FY26E, led by ramp-up of recent capacity additions, upcoming expansions and pick-up in demand along with synergy benefits from parent company's units. Moreover, commencement of 3.3 mtpa clinker at Amethi would further help in cement production growth," said ICICI Direct Research in a note on 4th April."We expect ACC to benefit substantially in terms of margins expansion, led by focus on operational efficiencies led by increasing waste heat recovery power share to 25% by FY25E from 9% at present, benign fuel prices and positive operating leverage (led by healthy volume growth). We also believe that, the potential synergy benefits from parent's other units (master supply agreement) & businesses (ports & logistics) would further help in improving its efficiencies in terms of raw material, power & fuel and freight cost. Moreover, we believe that company's cement realisation would also rise in the coming periods led by pick-up in demand, increasing industry consolidation and increasing share of premium products. Thus, going ahead, we estimate EBITDA/ton to improve to Rs 950/ton by FY26E (from Rs 498/ton in FY23 and Rs 840/ton in 9MFY24)," ICICI Direct said."We believe that ACC is strongly positioned led by strong parentage, focus on operational efficiencies, healthy volume growth & strong balance sheet with net-cash position. We expect revenue to grow at ~9% CAGR over FY23-26E to Rs 22,879 crore in FY26E. However, EBITDA & PAT are expected to grow at ~44% & ~73% CAGR over the same period to Rs 3880 crore & Rs 2446 crore respectively in FY26E, led by considerable margin expansion. Valuation at 11.2x EV/EBITDA on FY26E basis (EV/ton of $123/ton) looks attractive considering the multiple tailwinds. We recommend BUY on ACC with target price of Rs 3225 per share (based on 14x FY26E EV/EBITDA)," ICICI Direct Research stated.

Disclaimer

The recommendations made above are by market analysts and are not advised by either the author, nor Greynium Information Technologies. The author, nor the brokerage firm nor Greynium would be liable for any losses caused as a result of decisions based on this write-up. Goodreturns.in advises users to consult with certified experts before making any investment decision.

# India, Pakistan attempted to 'interfere' in Canada's polls, alleges Canadian spy agency

The Canadian spy agency has alleged that India and Pakistan had tried to "interfere" in Canada's federal elections in the 2019 and 2021 general elections, reported a media report on Friday.An unclassified summary by the Canadian Security Intelligence Service (CSIS) alleging the interference was tabled as part of the Federal Commission of Inquiry examining possible meddling by China, India, Russia and others in the 2019 and 2021 elections.The Indian government has strongly rejected as "baseless" allegations of its interference in Canadian elections and asserted that the core issue has been Ottawa's meddling in New Delhi's internal affairs."We have seen media reports about the Canadian commission enquiring into ...We strongly reject all such baseless allegations of Indian interference in Canadian elections," external affairs ministry spokesperson Randhir Jaiswal said in New Delhi in February.During a press briefing in February, Jaiswal said, "We have seen media reports about the Canadian commission enquiring into ...We strongly reject all such baseless allegations of Indian interference in Canadian elections.""It is not the government of India's policy to interfere in the democratic processes of other countries. In fact, quite on the reverse, it is Canada which has been interfering in our internal affairs," he added.

**What did the CSIS report say?**

A document by the Canadian Se-



curity Intelligence Service that the Federal Commission of Inquiry is examining the possible interference of foreign nations like India, Pakistan, China and Russia in the country's elections in 2019 and 2021.In 2021, the government of India had "intent to interfere and likely conducted clandestine activities," including using an Indian government proxy agent in Canada, the CSIS alleged in the documents.The Canadian spy agency further alleged that the Indian government in 2021 ran foreign interference activities that "were centred on a small number of electoral districts."The Indian government targeted those ridings because there was a perception by India that "a portion of Indo-Canadian voters were sympathetic to the Khalistani movement or pro-Pakistan political stances," the CSIS document said.The CSIS has amassed "a body of intelligence" that indicates a government of India "proxy agent may have




## ట్రెండ్ సెట్ చేసిన దర్శకులు.. కమ్ బ్యాక్ ఇవ్వాల్సిందే.



సౌత్ ఇండియాలో అందరి దృష్టిని ఆకర్షించిన తమిళ్ స్టార్ డైరెక్టర్స్ అంటే వెంటనే శంకర్, మురుగదాస్, గౌతమ్ మీనన్, సెల్వ రాఘవన్ పేర్లు వినిపిస్తూ ఉండేవి. వీరు కోలీవుడ్ కి మరుపురాని సక్సెస్ లు ఇచ్చారు. కోలీవుడ్ సినిమా అంటే కచ్చితంగా శంకర్ కి ఒక పేజీ ఉంటుంది. ఆ ఇండస్ట్రీ స్థాయిని శంకర్ తన సినిమాలతో పెంచారని చెప్పొచ్చు. ఏఆర్ మురుగదాస్ కూడా సోషల్ ఎలిమెంట్స్ ని కమర్షియల్ లైన్ లో తెరకెక్కించి బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. ఇక ప్రేమకథలు, కాప్ స్టోరీస్ కి కేరాఫ్ అడ్రెస్ గా గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఉండేవారు. సెల్వ రాఘవన్ అనేసరికి లవ్ స్టోరీస్ తో పాటు, యుగానికి ఒక్కడు లాంటి విభిన్న కథలు మనకి గుర్తుకొస్తాయి. అయితే ఈ దర్శకులు గత కొన్నేళ్ల నుంచి ప్రేక్షకులని మెప్పించడంలో ఫెయిల్ అవుతున్నారు. ఈ జెనరేషన్ ఆడియన్స్ పల్స్ పట్టుకోవడంతో విఫలం అయ్యి వరుస పరాజయాలు సొంతం చేసుకుంటున్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ సినిమాలలో సోషల్ కాన్సెప్ట్ కి తోడు బలమైన సంఘర్షణ కనిపిస్తుంది. అలాగే ప్రేక్షకులని కట్టిపడేసే ఎమోషన్స్ కూడా ఉంటాయి. అయితే ఆయన నుంచి చివరిగా వచ్చిన స్నేహితుడా, ఐ, 2.ఓ, ఇప్పుడు ఇండియన్ 2 సినిమాలలో బిగ్గెస్ట్ డిజాస్టర్స్ గా మారాయి. గత సినిమాలలో ఉన్న ఎమోషనల్ ఎలిమెంట్స్ ఈ చిత్రాలలో పూర్తిగా మిస్ అయ్యాయి. గ్రాండ్ నెస్ కోసం ప్రయత్నం చేసి క్రమంలో అతని ఒరిజినాలిటీ మిస్ చేశారనే అభిప్రాయం ప్రేక్షకుల నుంచి వినిపిస్తోంది. ఇక ఏఆర్ మురుగదాస్ 2014లో సల్మాన్ ఖాన్ తో జయహో సినిమా చేశారు. ఆ సినిమా ఏవరేజ్ టాక్ తెచ్చుకుంది. తరువాత కత్తి, సర్కార్ సక్సెస్ అయ్యాయి. అయితే స్పైడర్, దర్బార్ సినిమాలు డిజాస్టర్ అయ్యాయి. 2020లో వచ్చిన దర్బార్ తర్వాత మురుగదాస్ లాంగ్ గ్యాప్ తీసుకున్నారు. రొటీన్ కమర్షియల్ ఫార్మాట్ లో మురుగదాస్ కథలు ఉంటున్నాయనే అభిప్రాయం ప్రేక్షకుల నుంచి వ్యక్తం అవుతోంది. ప్రస్తుతం హిందీలో సల్మాన్ ఖాన్ తో సికందర్, శివకార్తికేయన్ తో ఒక సినిమా మురుగదాస్ చేస్తున్నారు. గౌతమ్ మీనన్ దర్శకుడిగా 2016 నుంచి ఇప్పటి వరకు నాలుగు సినిమాలు చేశారు. అందులో మూడు ఫెయిల్యూర్ అయ్యాయి. విక్రమ్ తో చేసిన ధృవ నక్షత్రం మూవీ రిలీజ్ కి నోచుకోలేదు. సెల్వ రాఘవన్ చాలా సెలక్టివ్ గా సినిమాలు చేస్తారు. అతను చివరిగా 2022 లో నానే వరువన్ సినిమా ధనుష్ తో చేశారు. ఈ సినిమా ఒకే అనిపించింది. యుగానికి ఒక్కడు సీక్వెల్ చేస్తానని ప్రకటించాడు. ఎందుకనో అది ఇంకా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం యాక్టర్ గా బిజీగా అయ్యారు. ఈ నలుగురు దర్శకులు తిరిగి మంచి కథలతో సక్సెస్ ట్రాక్ లోకి రావాలని వారి ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. శంకర్ నెక్స్ట్ గేమ్ చేంజర్ మూవీతో ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాడు. మురుగదాస్ సికందర్ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ కావొచ్చు. గౌతమ్ మీనన్, సెల్వ రాఘవన్ నెక్స్ట్ మూవీస్ పై ఎలాంటి స్పష్టత లేదు.

## పింక్ శారీలో సంయుక్త.. ఆహా ఏమి అందం!




హీరోయిన్ సంయుక్త మీనన్ కు టాలీవుడ్ లో ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. తెలుగులో ఫస్ట్ సినిమా పవన్ కళ్యాణ్ తో చేసిన ఈ బ్యూటీ.. బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. భీమ్లా నాయక్ మూవీలో సంయుక్త తన అందం, అభినయంతో సినీ ప్రియులను తెగ మెప్పించింది. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకున్న సంయుక్త.. గోల్డెన్ బ్యూటీగా మారిపోయింది. అతి తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది అమ్మడు. భీమ్లా నాయక్ తర్వాత తెలుగులో బింబిసార, సార్, విరూపాక్ష, డెవిల్ సినిమాలు చేసింది సంయుక్త. వాటిలో డెవిల్ మినహా మిగతా మూడు చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్లు అయ్యాయి. దీంతో బ్యూటీ క్రేజ్ ఓ రేంజ్ లో పెరిగిపోయింది. ప్రస్తుతం తెలుగులో యంగ్ హీరో నిఖిల్ స్వయంభులో నటిస్తోంది. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఫిమేల్ లీడ్ రోల్ చేస్తోంది. ఈ మూవీతో పాటు మాలీవుడ్ లో బిజీ బిజీగా గడుపుతోంది బ్యూటీ. ఇటీవల బాలీవుడ్ మూవీలో కూడా ఛాన్స్ కొట్టేసింది. స్పై ఫేమ్ చరణ్ తేజ్ ఉప్పాలపాటి దర్శకత్వం వహిస్తున్న మహారాగ్ని మూవీలో కీలక పాత్ర పోషిస్తోంది సంయుక్త మీనన్. కొన్ని రోజుల క్రితం విడుదల అయిన గ్లింప్స్ లో కనిపించి ఆకట్టుకుంది. కారు రేసింగ్ లో గ్లామరస్ డ్రెస్? తో ఎంట్రీ ఇచ్చి ఫిదా చేసింది. అయితే సినిమాలతో బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు సందడి చేస్తుంటోంది. తన ఫ్యాన్స్ కోసం డైలీ అప్డేట్స్ ఇస్తుంటోంది. చీరలతో పాటు మోడ్రన్ డ్రెస్సుల్లో ఫోటోలు దిగి పోస్ట్ చేస్తూ అలరిస్తుంటోంది. ఒక్కో ఔట్ ఫిట్ లో వేరే లెవెల్ పోజులిస్తుంటోంది. క్లాసీగా, డీసెంట్ గా తరచుగా గ్లామర్ షో చేస్తుంటోంది. అలా తన ఫాలోవర్స్ ను భారీగా పెంచుకుంటోంది. తాజాగా అదిరిపోయే పిక్స్ ను షేర్ చేసింది. పింక్ కలర్ ప్లెయిన్ శారీలో దిగిన ఫోటోలను పోస్ట్ చేసింది. స్లీవ్ లెస్ బ్లౌజ్ ను వేసుకున్న అమ్మడు.. క్రేజీ నెక్ సెట్ ను ధరించింది. స్టన్నింగ్ గా కనిపిస్తోంది. చీర పైటను కాస్త పక్కకు వేసుకుని ఎద అందాలతో కవ్విస్తోంది అమ్మడు. క్లాసీగా కనిపిస్తూనే సెగలు రేపుతోంది. నడుము మడతలు కనిపించేలా స్టిల్స్ ఇస్తూ హీట్ పుట్టిస్తోంది. ప్రస్తుతం సంయుక్తకు సంబంధించిన పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఫైర్ ఇమోజీలను కామెంట్స్ గా పెడుతున్నారు నెటిజన్లు. సో బ్యూటిఫుల్ అంటూ కొనియాడుతున్నారు. సంయుక్త గ్లామర్ కు ఫిదా అయ్యామని చెబుతున్నారు. మరి అమ్మడు అందాలను చూశారా?

## కిరణ్ అబ్బవరం ఫస్ట్ పాన్ ఇండియా.. 'క' టీజర్ ఇంట్రెస్టింగ్!



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. రాజావారు రాణివారు, ఎస్ ఆర్ కళ్యాణమండపం సినిమాలతో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. అయితే కొన్ని నెలలుగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన.. ఇప్పుడు తొలి పాన్ ఇండియా సినిమా చేస్తున్నారు. వివాహం జరిగాక కొంచెం గ్యాప్ తీసుకుని.. మళ్లీ ఇప్పుడు 'క' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు టాలెంటెడ్ నటుడు కిరణ్ అబ్బవరం. 1970 బ్యాక్ డ్రాప్ లో ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు డైరెక్టర్లు సుజిత్, సందీప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ నుంచి రీసెంట్ గా మేకర్స్ రిలీజ్ చేసిన స్పెషల్ ప్రీ లుక్ పోస్టర్ మంచి రెస్పాన్స్ అందుకుంది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా మూవీని రిలీజ్ చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. తాజాగా ఈ సినిమా టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. 12 రాశుల సింబల్స్ ఉన్న ప్రత్యేక మిషన్.. చక్రంలా తిరుగుతున్న సీన్ తో టీజర్ ప్రారంభమైంది. ఆ తర్వాత ఎవరు నువ్వు.. ఎక్కడి నుంచి వచ్చావ్.. పక్క వాళ్ళ ఉత్తరాలు చదివే అలవాటు ఏంటి? నీకంటూ ఎవరూ లేరా.. అంటూ బ్యాక్ గ్రౌండ్ డైలాగ్ తో ఇంట్రెస్టింగ్ గా మారింది. నాకు తెలిసి నేను మంచి.. నాకు తెలియని నేను.. అంటూ హీరో డైలాగ్ తో టీజర్ ఒక్కసారి వేరే ట్రాన్స్ లోకి తీసుకెళ్లింది. యాక్షన్ సీక్వెన్స్, జాతర, తోలుబొమ్మలాట వంటివి గ్లింప్స్ లో చూపించారు మేకర్స్. ఆ తర్వాత కిరణ్ అబ్బవరం లుక్ ను రివీల్ చేశారు. అందులో వేరే లెవల్ లో ఉన్నారాయన. అనంతరం సాఫ్ట్ లుక్ లోకి వచ్చారు. మొత్తానికి టీజర్ ఇంట్రెస్టింగ్ గా సాగుతూ ఆస్తకి రేపుతోంది. సోషల్ మీడియాలో కూడా వైరల్ గా మారింది. టీజర్ లో కిరణ్ అబ్బవరం.. ఊర మాస్ లుక్ అదిరిపోయింది. సినిమాలో ఆయన యాక్షన్ కూడా అదరగొట్టేసినట్లు కనిపిస్తోంది. వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సినిమాను చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మిస్తున్నారు. ఖైదీ, సర్దార్ లాంటి చిత్రాలకు వర్క్ చేసిన టాలెంటెడ్ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ మ్యూజిక్ అందిస్తున్నారు. విశ్వాస్ డేనియల్, సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రాఫర్లుగా, శ్రీ వరప్రసాద్ ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనున్నారు. మరి ఈ సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

## అప్పుడు సందీప్ అలా.. ఇప్పుడు నాగి ఇలా..



నాగ్ అశ్విన్.. కొద్దిరోజులుగా ఇండియన్ సినీ ఇండస్ట్రీలో ఈ పేరు బాగా వినిపిస్తోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఆయన తెరకెక్కించిన కల్కి 2898 ఏడీ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. నాగ్ అశ్విన్ టాలెంట్ పట్ల ఇప్పటికీ ప్రశంసలు కురుస్తూనే ఉన్నాయి. అయితే వరల్డ్ వైడ్ గా కల్కి రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి దూసుకుపోతోంది. దీంతో ప్రభాస్.. రీసెంట్ గా థ్యాంక్స్ చెబుతూ వీడియో మెసేజ్ ఇచ్చారు. తాజాగా నాగ్ అశ్విన్ కూడా అంతటి బిగ్ సక్సెస్ అందించిన సినీ ప్రియులకు థ్యాంక్స్ చెబుతూ పోస్ట్ పెట్టారు. "ఈ మైలురాయి మా లాంటి యంగ్ టీమ్ కు సో బిగ్గెస్ట్. దీనిని ఎలాంటి రక్తపాతం, హింస, అశ్లీలత, రెచ్చగొట్టే కంటెంట్ లేకుండా సాధించడం గొప్ప విషయం. అందుకే అండగా నిలిచిన ప్రేక్షకులు, సినీ నటీనటులకు థ్యాంక్స్. ఇండియన్ సినిమా రేపటి కోసం.." అంటూ నాగ్ అశ్విన్ పోస్ట్ చేయగా.. అది కాస్త నెట్టింట వైరల్ గా మారింది. దీంతో నాగ్ అశ్విన్.. గత ఏడాది వచ్చిన యానిమల్ మూవీపై పంచ్ వేశారని కొందరు నెటిజన్లు అన్నారు. అలాంటిదేం లేదని మరి కొందరు వాదించారు. అలా పెద్ద ఎత్తున చర్చ ఊపందుకుంది. వెంటనే నాగి తన పోస్ట్ ను డిలీట్ చేశారు. కానీ అప్పటికే అనేక మంది సందీప్ ఫ్యాన్స్ పోస్టులు పెట్టేశారు. బిగ్ క్యాస్టింగ్, భారీ బడ్జెట్, స్పెషల్ సైన్స్ ఫిక్షన్ కాన్సెప్ట్.. అలా అన్ని అంశాలు ఉండడం వల్ల కల్కి రూ.1000 కోట్లు వసూలు చేసిందని ఆరోపించారు. కానీ యానిమల్.. కల్కిలో 25 శాతం బడ్జెట్ తో భారీ విజయం సాధించిందని చెబుతున్నారు. ఎమోషన్స్, స్ట్రాంగ్ మ్యూజిక్, ఫుల్ యాక్షన్ తో హిట్ అయిందని అంటున్నారు. అదే సమయంలో నాగ్ అశ్విన్ మహానటి మూవీ గురించి సందీప్ వంగా.. అప్పట్లో మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. ఆ సినిమాకు తాను డైరెక్టర్ ను అయ్యి ఉంటే.. మరిన్ని భావోద్వేగాలతో పాటు పలు అంశాలను యాడ్ చేసేవాడినని తెలిపారు సందీప్ వంగా. నాగ్ అశ్విన్ మేకింగ్ ను నేరుగా విమర్శించనప్పటికీ, తన వెర్షన్ లో సినిమా ఎలా ఉంటుందనేది చెప్పారు. దీంతో అందుకే నాగి.. ఇప్పుడు సందీప్ కు పరోక్షంగా కౌంటర్ ఇచ్చారని నెటిజన్లు అంటున్నారు. మొత్తానికి ఈ విషయం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఒక్కొక్కరు ఒక్కోలా స్పందిస్తున్నారు. దీంతో మళ్లీ నాగ్ అశ్విన్ ఏమైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

## ఒక్క సిరీస్‌తోనే కెప్టెన్‌గా చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్



జింబాబ్వేతో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌ను భారత్ 4-1 తేడాతో కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జింబాబ్వే పర్యటనకు వెళ్లిన యువ భారత్ అనుహ్యంగా తొలి మ్యాచ్‌లో ఓటమి పాలైంది. తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో గెలుపొంది సిరీస్‌ను దక్కించుకుంది. ఈ సిరీస్ విజయంతో భారత కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ అద్భుతమైన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఓ ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో విదేశీ గడ్డపై నాలుగు విజయాలు సాధించిన తొలి భారత కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రికార్డు సృష్టించాడు. భారత టీ20 జట్టుకు 14వ కెప్టెన్ అయిన గిల్.. రోహిత్ శర్మ (50), ధోనీ (42), విరాట్ కోహ్లీ (32), హార్దిక్ పాండ్య (10), సూర్యకుమార్ యాదవ్ (5) తర్వాత అత్యధిక విజయాలు సాధించిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. "ఇదొక అద్భుతమైన సిరీస్. మొదటి మ్యాచ్‌లో ఓటమి తర్వాత మా జట్టు సభ్యులు దెబ్బతిన్న పులిలా పంజా విసిరారు. జట్టు ప్రదర్శనపై చాలా సంతోషంగా ఉన్నా. ఎందుకంటే మా టీమ్‌లో చాలామందికి విదేశీ గడ్డపై ఆడిన అనుభవం లేదు. అయినప్పటికీ పరిస్థితులను అర్థం చేసుకొని అద్భుతంగా ఆడారు. త్వరలో జరగనున్న శ్రీలంక పర్యటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని గిల్ ఐదో టీ20 అనంతరం అన్నాడు.

సిక్స్‌ల్లో జైస్వాల్ రికార్డు

జింబాబ్వేతో జరిగిన ఐదో టీ20లో భారత్ 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ తొలుత 6 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో జింబాబ్వే 125 పరుగులకే ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ (%ఘుంప్త్ఘుంజఞ జీుఅంఘుశ్రీ%) (12బీ 5 బంతుల్లో 2 సిక్స్‌లు) త్వరగానే నిష్క్రమించినప్పటికీ ఓ రికార్డును సృష్టించాడు. అంతర్జాతీయ టీ20 చరిత్రలో మొదటి రెండు బంతులకు సిక్స్‌లు కొట్టిన రెండో క్రికెటర్‌గా జైస్వాల్ ఘనత అందుకున్నాడు. సికిందర్ రజా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో ఫస్ట్ రెండు బాల్స్‌ను జైస్వాల్ సిక్సర్లుగా మలిచిన సంగతి తెలిసిందే. జైస్వాల్ కంటే ముందు టాంజానియా ఆటగాడు ఇవాన్ సెలెమాని 2022లో రువాండాపై ఈ ఫీట్ సాధించాడు.

## 'తుది జట్టులో చోటు లేకపోయినా అతడిని శ్రీలంక టూర్‌కు ఎంపిక చేయండి'



జింబాబ్వేతో ఐదు టీ20ల సిరీస్‌ను 4-1 తేడాతో కైవసం చేసుకున్న భారత్.. ఈ నెలాఖరులో శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఆతిథ్య జట్టుతో టీమ్‌ఇండియా మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. పల్లెకెలె వేదికగా జులై 27, 28, 30 తేదీల్లో టీ20లు, కొలంబోలో ఆగస్టు 2, 4, 7 తేదీల్లో వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించే అవకాశముంది. గౌతమ్ గంభీర్ ఈ పర్యటనతోనే భారత్ కోచ్‌గా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టనున్నాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ ఆటగాడు సబా కరీమ్ సెలక్టర్లకు, టీమ్ మేనేజ్‌మెంట్‌కు పలు సూచనలు చేశాడు. శ్రీలంక టూర్‌లో టీ20 సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌తో కలిసి యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా కొనసాగించాలన్నాడు. అదేవిధంగా జింబాబ్వే పర్యటనలో సెంచరీతో అదరగొట్టిన అభిషేక్ శర్మ కు తుది జట్టులో చోటు దక్కకపోయినా కనీసం జట్టులోకైనా తీసుకొనే అవకాశం కల్పించాలని కోరాడు. "టాప్ ఆర్డర్ అత్యంత కీలకం. సెలక్టర్లు ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేస్తారని భావిస్తున్నా. ఎలాగూ మూడో స్థానంలో రిషబ్ పంత్, నాలుగో స్థానంలో సూర్యకుమార్ యాదవ్ ఉంటారు. దీంతో అభిషేక్ శర్మకు టాప్ ఆర్డర్‌లో అవకాశం లేదు. కనీసం అతడిని జట్టులోకైనా తీసుకునే అవకాశం కల్పించాలి. టీ20ల్లో కెప్టెన్ ఎవరు అనే దానిపై కూడా ఇది ఆధారపడి ఉంటుంది. గౌతమ్ గంభీర్ ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. కెప్టెన్, కోచ్ జట్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నారు, వారి ఆలోచనా విధానానికి అనుగుణంగా ఆటగాళ్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. రుతురాజ్ గైక్వాడ్‌తోపాటు చాలామంది ఆటగాళ్లు టాప్ ఆర్డర్‌లో స్థానం కోసం ఎదురుచూస్తున్నారు" అని సబా కరీమ్ పేర్కొన్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com